ఎంఎన్‌రేగా పనులు ప్రారంభించాలి : డిఆర్డీఓ

కొడంగల్,డిసెంబరు 21ప్రభాతవార్త మండలంలోని ప్రతి గ్రామంలో ఎంజిఎన్‌ఆర్‌ఈజీఎస్ పనులను ప్రారంబించాలని డిఆర్డీఓ శ్రీనివాస్ ఆదేశించారు.శనివారం కొడంగల్ మండలంలోని హస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన నర్సరీతో పాటు గ్రామంలో ఆర్టికల్చర్ కింద మామిడి తోటల పెంపకంలో భాగంగా హస్నాబాద్ గ్రామంలోని మామిడి తోటలను సందర్శించారు.అనంతరం కొడంగల్ మండల పరిషత్ కార్యాలయంలో కొడంగల్,దౌల్తాబాద్ మండలాలకు చెందిన క్షేత్ర సహాయకులు,సాంకేతిక సహాయకులు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్,ఏపీఓలతో సమీక్షా సమావేశంలో మాట్లాడారు.సోమవారం నుంచి ప్రతి గ్రామపంచాయతీలో ఎంజిఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద అన్ని గ్రామాల్లో పనులు ప్రారంబించాలని ఆదేశించారు.ఇట్టి పనులలో ప్రాముఖ్యత గల ఫాం పాండ్స్,ఫిష్ పాండ్స్,నాడెప్ కాంపోస్టు పీట్స్ వర్మీ కంపోస్టు పిట్స్,అజోల్ల పిట్స్,పశువుల షెడ్లు,గొర్రెలు,మేకల షెడ్లు మొదటి ప్రాముఖ్యతగా సోమవారం నుంచి పనులు మొదలుపెట్టి వచ్చే మార్చి నాటికి పూర్తి చేయాలన్నారు.పనుల్లో ఆసక్తి గల రైతులు ఎలాంటి సందేశాలున్న మండల పరిషత్ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. ఏపీడీ సరళ,స్థానిక ఎంపీడీఓ ఉషశ్రీ,దౌల్తాబాద్ ఎంపీడీఓ శ్రీనివాస్,ఎంపీఓ జైపాల్‌రెడ్డి,ఏపీఓ రాములు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

ప్రదర్శనలను పరిశీలిస్తున్న నేతలు,ఉపాధ్యాయులు

పరిగి, డిసెంబరు 21, ప్రభాతవార్త పరిగి నియోజకవర్గంలోని పలు పాఠశాలల్లో జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా వైజ్ఞానిక గణిత శాస్త్ర ప్రదర్శనలను పాఠశాల యాజమాన్యాలు, విద్యార్థులతో నిర్వహించారు. మహాత్మ జ్యోతి బాపూలే బాలికల గురుకుల పాఠశాల పరిగిలో నిర్వహించిన గణిత శాస్త్ర ప్రదర్శనలకు పలువురు నేతలు, విద్యావంతులు హాజరయ్యారు.గణిత శాస్త్ర ప్రదర్శనలు, సంస్కృతిక కార్యక్రమాలు, పలు రకాల పోటీలను నిర్వహించారు.సేవా రత్న అవార్డు గ్రహీత, రాష్ట్ర ఒబీసి మోర్చా జనరల్ సెక్రటరీ వెన్న ఈశ్వరప్ప హాజరై మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుపై తీసుకొనే నిర్ణయాలపై పలు సూచనలు అందించారు. పార్థసారథి, పెంటయ్య గుప్తా, విజయ్ కుమార్, నరసింహ, గోవింద్ నాయక్, సిద్ధిక్, పాఠశాల ప్రిన్సిపాల్ హరిత, సిబ్బంది పాల్గొన్నారు.

వీధికో ఆర్ఎంపి, పిఎంపి వైద్య కేంద్రం

హద్దులు దాటి వైద్యం..రోగుల ప్రాణాలతో చెలగాటం

ఇటీవల మండల కేంద్రంలో తనిఖీలు నిర్వహిస్తున్న వైద్యాధికారులు (ఫైల్)

నవాబుపేట డిసెంబరు 20,ప్రభాతవార్త : ఈ సృష్టిలో ఇప్పటి వరకు ప్రతి సృష్టి జరగని ఒకే ఒకటి ప్రాణం. అది పోయిందంటే తిరిగిరాదు. అంతటి విలువైన ప్రాణాలతో కొందరు చలగాట మాడుతున్నారు. వారే కొందరు ఆర్ఎంపీలు, పీఎంపీలు వారు హద్దులు దాటి వైద్యం చేస్తూ కుబేరులవుతున్నారు. ప్రశ్నిస్తే అంతు చూస్తామని బెదిరించే స్తాయికీ చేరుకున్నారు. ఈ నేపథ్యంలో సులభంగా డబ్బుసంపాధించే సులువైనా మార్గంగా ఎన్నుకున్న కోందరు ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులుగా అవతరామేత్తి అమాయక ప్రజల ప్రణాలతో పరిహాసమాడుతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విషయంలో నకిలీ వైద్యదులపై చర్యలు తీసుకునే అధికారం సంబంధిత ఉన్నత అధికారులకు ఉన్నప్పటికీ వారు ఎందుకు స్పందించడం లేదనేది పరిశీలకులను వేధించే ప్రశ్న. మండల కేంద్రంతో పాటు అయా గ్రామాల్లో దాదాపు రెండు దశాబ్దకా లాల పాటుగా ఏలాంటి అనుమతులు లేకుండా వైద్య కేంద్రాలను, మెడికల్ షాపులను నిర్వహిస్తుంటే ఎట్టకేలకు వారం రోజుల క్రితం మండల వైద్యాధికారి రోహిత్ సిబ్బందితో వెళ్ళి ఆకస్మీఖ తనిఖీలు నిర్వహించి రెండు అనుమతులు నేని ఆర్ఎంపీ ప్రథమ చికిత్స కేంద్రాలను మూసివేయించారు. ఈ తనిఖీల్లో వారికి తెలిసిన విషయాలు తెలుసుకుని ఆశ్చర్యానికీ గురైయ్యారు. ప్రథమ చికిత్స పేరుమాటున ఆర్ఎంపీలు అన్నిరకాల వేద్యసేవలు నిర్వహిస్తూన్న విషయం తెలుసుకుని అవాక్కయ్యారు. కోట్లాది రూపాయల వ్యయంతో ఖరీదైనా వైద్య విద్యలు నేర్చుకుని ఈ పోటి ప్రపంచంలో ఏటికీ ఎదురీదుతుంటే రూపాయి ఖర్చులేకుంగా హర్వుల్లైన వైద్యుల వద్ద పనిచేసిన కొందరు అనుభవంతో వైద్యులుగా అవతరమేత్తి ప్రజల ప్రణాలతో చలగాటమాడుతున్న వైనం అనాదిగా కోనసాగుతున్న ప్రభుత్వం ఈ విషయంలో సరైనా విధంగా స్పందించపోవడంతో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న ఈ నకిలీ వైద్యం మాఫీయాను నిర్మూలించడంలో విఫలమైయిం దనే మేధావి వర్గం అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులు అమాయక ప్రజలకు ఐడోస్ మాత్రలు ఇచ్చి సత్వరమే ఉపశమనం లభించే విధంగా ఏలాంటి అనుబంధ పరీక్షలు నిర్వహించకుండా వైద్యం అంధించడంతో వాటికి అలవాటు పడి ఈ వైద్యానికీ ప్రధాన్యం ఇవ్వడంతో వారి పంట పండుతోంది. ఈ నేపథ్యంలో గ్రామాల్లో వారి వైద్యసేవలు నిర్విగ్నంగా కొనసాగుతున్నాయని పరిశీలకులు భావిస్తున్నారు. నిపుణులైనా వైద్యులు అనుబంధ పరీక్షలు నిర్వహించి రోగులకు వైద్యం అంధించడంలో కొంత అలస్యం జరిగినా చక్కటి పరిష్కారం లభిస్తుందనే విషయం బోధపడక అమాయక ప్రజలు గ్రామాల్లో వీధికోకటిగా వెలసిన ప్రథమ చికిత్స కేంద్రాలను ఆశ్రయిస్తున్నారని పలువురు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం గ్రామాల్లో పల్లె దవాఖానలను ఏర్పాటు చేయించింది. వీటిని ఉపయో గించుకోకుండా నకిలీ వైద్యం కోసం బారులు తీరుతున్న తీరు కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ప్రజలకు వైద్యసేవలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. అంతే కాకుండా కార్పోరేట్ ఆసుపత్రులకు పరోక్షంగా రెఫర్ చేసే స్తాయికీ కూడా కోందరు ఆర్ఎంపీ వైద్యులు చేరుకున్నారంటే వారు ఏస్థాయిలో ప్రజలను మోసంచేస్తున్నారో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉన్నదని పలువురు భావిస్నున్నారు. ఇప్పటికైనా ఈ నకిలీ వైద్యుల నుండి ప్రజల ప్రణాలను రక్షించాలని హద్దులు దాటి వైద్యం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పరిశీలకులు కోరుతున్నారు. ఈ నకిలీ వైద్య మాఫీయాను రూపుమాపాలని కోరుతున్నారు.

హద్దులు మీరి వైద్యం చేస్తే చర్యలు తప్పవు
వైద్యాధికారి రోహిత్

ప్రథమ చికిత్స కేంద్రాల మాటున హద్దులు దాటి వైద్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు. అనుమతులు పొందిన ప్రథ మ చికిత్స కేంద్రాల్లో కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి. లేనిపక్షంలో చర్యలు తప్పవు. మండలంలో దాదాపు 15 వరకు అనుమతులు నేకుండా ప్రథమ చికిత్స కేంద్రాలు కొనసాగుతు న్నట్లు ప్రాథమిక సమాచారం ఉందని తెలిసింది. ఉన్న తాధికారుల ఆదేశాల మేరకు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తాం. ఉటీవలే అనుమతులు లేని రెండు ప్రథ మ చికుత్స కేంద్రాలను చూసివేయించాం. చేయాలని వారిపై పైఅధికారులు చర్యలు తీసుకోనున్నారు.

మెట్రో ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నేతలు

మేడ్చల్ వరకు మెట్రోను పొడిగించాలి

మేడ్చల్, డిసెంబర్ 21. ప్రభాతవార్త : మేడ్చల్ వరకు మెట్రోను ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం నగరంలోని బేగంపేటలోని కార్యాలయంలో హైదరాబాద్ మెట్రో ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డిని మేడ్చల్ నేతలు కలిసి వినతి పత్రం అందజేశారు. నగరంలోని ప్యారడైస్ నుంచి మేడ్చల్ వరకు మెట్రోను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన రెండో ఫేస్‌లో చేర్చాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. మేడ్చల్ ప్రాంతం ఉత్తర తెలంగాణ ప్రజలకు భూభాగానికి నివాస ప్రాంతమైన బోయినపల్లి నుంచి మేడ్చల్ పరిసర ప్రాంతాల్లో విద్య, ఉపాధి కోసం సుమారు 20 నుండి 30 లక్షల వరకు ప్రజలు నివసిస్తున్నారని తెలియజేశారు. కొత్తగా మేడ్చల్ సమీపంలోని కండ్లకోయలో ఐటీ పార్క్ నిర్మాణ పనులు ప్రారంభించారని, అనేక విద్య, వ్యాపార, వాణిజ్య సంస్థలు, వేర్ హౌజ్‌లు ఏర్పాటుతో మేడ్చల్ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతున్నదని వివరించారు. మేడ్చల్ వరకు మెట్రోను పొడిగించడానికి రేవంత్ రెడ్డి, హైదరాబాద్ మెట్రో ఎండి చర్యలు తీసుకోవాలని కోరారు.నాయకులు పాతూరి సుధాకర్ రెడ్డి, ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్, గోలికార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళ హత్యకేసులో వ్యక్తి అరెస్టు
షాద్‌నగర్ సీఐ విజయ్‌కుమార్

నిందితుడు ప్రవేశపెట్టి వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

షాద్‌నగర్, డిసెంబరు 21 ప్రభాతవార్త : చెత్త ఏరుకునే మహిళను అత్యంత పాషవికంగా కొట్టి హత్య చేసిన కేసులో నిందితుడిని పోలీసులు చాకచక్యంగా అరెస్టు చేశారు. శనివారం కర్నూలు జిల్లా ఆలూర్ మండలం జోలాపూర్ గ్రామానికి చెందిన నిందితుడు వడ్డె వెంకటేష్ (40)ను రిమాండ్‌కు తరలించినట్లు స్థానిక సీఐ విజయ్ కుమార్ మీడియాకు వెల్లడించారు. కేసు వివరాలను వెల్లడిస్తూ డిసెంబర్ 15న రాత్రి బుచ్చిగూడ అండర్‌పాస్ బ్రిడ్జి కింద చెత్త ఏరుకుని ఉంటున్న పావని (35)ని స్థానికంగా బిక్షాటన, లేబర్ పని చేసుకునే వడ్డె వెంకటేష్ ప్రశ్నిస్తూ ఎక్కడికి వెళ్లావని అడగగా మక్తల్‌లో నివాసం ఉండే తన భర్త వాకిటి శ్రీనివాస్ వద్దకు వెళ్లి వచ్చినట్లు చెప్పగా, తీవ్ర ఆగ్రహానికి గురైన వడ్డె వెంకటేష్ పావనిని కట్టెతో తలపై, శరీరంపై విచక్షణా రహితంగా కొట్టాడని తెలిపారు. తెల్లారి లేచిచూసే సరికి పావని గాయాలతో మృతి చెందిందని తెలుసుకున్న వడ్డె వెంకటేష్ పావని వద్ద ఉన్న చిన్నారి కూతురుకు చాయ్ తీసుకువస్తానంటూ చెప్పి అక్కడి నుండి రైల్వే స్టేషన్‌కు వెళ్లి కర్నూల్‌కు నిందితుడు పారిపోయినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి, డీసీపీ రాజేష్ ఆదేశాలతో ఏసీపీ రంగస్వామి పర్యవేక్షణలో సీఐ విజయ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి కర్నూలు వద్ద నిందితుడు వడ్డె వెంకటేష్‌ను అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు. నిందితుడిని పట్టుకునేందుకు సీఐ విజయ్‌కుమార్, డిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ శరత్ కుమార్, సిబ్బంది కరుణాకర్, రఫి, మహేష్, రాజు సహకారంతో నిందితుడు వడ్డె వెంకటేష్‌ను పట్టుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని నిందితుడిని రిమాండ్‌కు తరలించిటన్లు తెలిపారు.

యూనిట్ అధ్యక్షులుగా ఎన్నికైన కె.కార్తీక్‌ను నూతన కమిటీని జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు బి.రవిప్రకాశ్ సన్మానించి అభినందించిన దృశ్యం

టిఎన్‌జిఓస్ కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షులుగా కార్తీక్
మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 21, ప్రభాతవార్త

మేడ్చల్ జిల్లా టిఎన్‌జిఓస్ కలెక్టరేట్ యూనిట్ నూతన అధ్యక్షులుగా కె.కార్తీక్‌ను, నూతన కార్యవర్గంను ఉద్యోగులు ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా టిఎన్‌జిఓస్ కలెక్టరేట్ యూనిట్ నూతన కమిటీని జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు బి.రవిప్రకాశ్, ప్రధాన కార్యదర్శి భరత్‌కుమార్‌లు ప్రకటించారు. జిల్లా కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షులుగా కె.కార్తీక్ (సీనియర్ అసిస్టెంట్ జి.డబ్ల్యు.డి ఆఫీస్ కలెక్టరేట్), ఉపాధ్యక్షులుగా కె.లక్ష్మయ్య, కార్యదర్శిగా సిహెచ్ కిషోర్, కోశాధికారిగ లింగాల అక్షయ్‌కుమార్, జాయింట్ సెక్రటరీలుగా వి.లలితాదేవి(మహిళా విభాగం),ఎం.చంద్రకాంత్, ఆర్గనైజింగ్ సెక్రట రీగా ఇ.లక్ష్మిప్రసన్న, ప్రచార కార్యదర్శిగా పి.ఉమాకాంత్, కార్యవర్గసభ్యులుగా ఎం.వెంకట్‌రెడ్డి, ఆర్.కిరణ్‌లు ఏకగ్రీవంగ ఎన్నికైనట్లు తెలిపారు. 2024-2027 మూడు సంవత్సరాల పాటు పదవీకాలం ఉంటుందన్నారు. కలెక్టరేట్ ఉద్యోగ యూనిట్ నూతన కార్యవర్గంను మేడ్చల్ జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు బి.రవిప్రకాశ్, ప్రధాన కార్యదర్శి భరత్‌కుమార్, కోశాధికారి గిరికాంత్‌లు అభినందించి సన్మానించారు. జిల్లా కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు కె.కార్తీక్ కలెక్టరేట్ ఉద్యోగులకు, టిఎన్‌జిఓస్ నాయకులకు దన్యవాదాలు తెలియజేశారు.

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ నారాయణరెడ్డి
పోలీసుల పనితీరు భేష్

రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ

దౌల్తాబాద్,డిసెంబరు 21 ప్రభాతవార్త; వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్‌ను శనివారంరోజు జిల్లా ఎస్పి కే.నారాయణరెడ్డి ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను క్షుణంగా పరిశీలించారు.ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...పోలీస్ స్టేషన్‌కు వచ్చిన పిర్యాదుదారునితో మర్యాదపూర్వ కంగా వ్యవహరించాలని అన్నారు.కమ్యూనిటి పోలిసింగ్,సీసిటీవిల ఉపయో గాలు మొదలగు విషయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,ఆన్‌లైన్‌లో ఎలాంటి ఫైల్స్ పెం డింగ్‌లో పెట్టవద్దని పెండింగ్‌లో ఉన్న ఫైల్స్ వెంటనే పూర్తి చేయాలని, డయల్ 100 పైన వచ్చే పిర్యాదుల పట్ల నిర్లక్యం చేయవద్దని పోలీస్ సిబ్బందిని ఆదేశించారు.అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడు తూ... బాల్య వివాహాలు,సైబర్‌క్రైం పట్ల కళాజాత బృందాలపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.దౌల్తాబాద్ మండలంలో ప్రస్తుతానికి క్రైం రేట్ తగ్గిందని, పోలీసుల పనితీరుని జిల్లా ఎస్పీ మెచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో పరిగి డిఎస్‌పి శ్రీనివాస్,కొడంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్‌రెడ్డి,దౌల్తాబాద్ ఎస్ఐ రవిగౌడ్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అటవీలో అక్రమంగా చెట్లు నరికిన ఇద్దరిపై కేసు నమోదు

ధారూరు,డిసెంబరు 21, ప్రభాతవార్త; అటవీలో అక్రమంగా చెట్లు నరికిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎఫ్ఆర్‌వో రాజేందర్ శనివారం తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. యాలాల మండలం రాస్నం గ్రామానికి చెందిన కావలి శీను, మొగులయ్య శుక్రవారం రాత్రి సమయంలో రాస్నం అడవి ప్రాంతంలో చెట్లను ఎవరికి తెలియకుండా నిప్పు పెడుతుండగా గస్తీ నిర్వహిస్తున్న అటవీశాఖ అధికారులు పట్టుకున్నారు. ఈ ఇద్దరు గత సంవత్సరంలో ఎకరం భూమిలో ఉన్న చెట్లను తొలగించి కంది విత్తనాలు వేశారని, మళ్ళీ పక్కన ఉన్న ఒక ఎకరంలో చెట్లను తొలగించడానికి ప్రయత్నిస్తున్న వారిని పట్టుకున్నట్లు తెలిపారు. ఈ ఇద్దరిపై అటవీ శాఖ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని ఎఫ్ఆర్ఓ చెప్పారు.

రాస్నం అడవిలో నిప్పు పెట్టిన ఆనవాళు

రాష్ట్రపతికి ఘనంగా వీడ్కోలు

అధికారులను అభినందించిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్, పాల్గొన్న పలువురు అధికారులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 21, ప్రభాతవార్త

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది పర్యటన విజయవంతం చేయటంలో జిల్లా సంబంధిత అధికారులు చేసిన కృషిని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ అభినందించారు. శనివారం మేడ్చల్ జిల్లా హకీంపేట్ ఎయిర్‌పోర్టులో భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకు ఘనంగ వీడ్కోలు కార్యక్రమం జరిగింది. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో శీతాకాల విడిది ఈ నెల 17నుంచి 21వ తేదీ వరకు ఐదు రోజుల పర్యటన పూర్తి చేసుకుని శనివారం ఉదయం ప్రత్యేక విమానంలో హకీంపేట్ ఎయిర్‌పోర్టు నుంచి బయలు దేరారు. ఈ సందర్భంగ జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు రాష్ట్రపతి ఈ నెల 17న ప్రత్యేక విమానంలో చేరుకోవటం జరిగిందని, శీతాకాల విడిది ఐదు రోజుల పర్యటన తరువాత శనివారం 21న హకీంపేట్ ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బయలు దేరినట్లు సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగ విధులు నిర్వహించి రాష్ట్రపతి పర్యటన విజయవంతం చేయటంలో అధికారులు కీలకంగ పనిచేశారని అన్నారు. రాష్ట్రపతి కోసం అధికారులకు అప్పగించిన పనులు బాధ్యతాయుతంగ పూర్తి చేశారని, పోలీసు, రెవెన్యూ, ఆర్‌అండ్‌బి, విద్యుత్, వైద్యఆరోగ్యశాఖ, సమాచార, అటవీ, సివిల్‌సప్లయి, అగ్నిమాపక సంబంధిత అధికారులు సమన్వయంతో కలిసి విజయవంతంకు కృషి చేశారని అధికారులను, సిబ్బందిని కలెక్టర్ గౌతమ్ అభినందించారు. హకీంపేట్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఘనంగ వీడ్కోలు పలకటానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్‌రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్‌లు విచ్చేయటంతో భారీగ పోలీసు బందోబస్తును హకీంపేట్ ఎయిర్‌పోర్టులో ప్రాంగణంలో ఏర్పాటు చేయటం జరిగింది.

అధికారులను అభినందించిన కలెక్టర్ గౌతమ్

పరిగికి నిధులు కేటాయించండి
సిఎంను కోరిన పరిగి ఎమ్మెల్యే

పరిగి డిసెంబరు 21 ప్రభాతవార్త పరిగి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు నిధులను కేటాయించాలని డిసిసి అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి శనివారం నాడు, అసెంబ్లీ ముఖ్యమంత్రి కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు...పరిగి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, పలు రోడ్ల నిర్మాణానికి నిధులను కేటాయించాలని కోరుతూ ముఖ్యమంత్రికి వినతి పత్రాన్ని అందజేశారు. రాబోయే రోజుల్లో పరిగి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తెలిపారు

సిఎంకు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

మాట్లాడుతున్న మాజీ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలి
దుకాణాల కూల్చివేతలపై సుదర్శన్‌రెడ్డి ఆగ్రహం

ఘట్‌కేసర్, డిసెంబరు 21, ప్రభాతవార్త: ఘట్‌కేసర్‌లో నిర్మిస్తున్న రైల్వే వంతెనలో ఇండ్లు, దుకాణాలు కోల్పోయిన బాధితులకు భూసేకరణ చట్టం-2013 ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు-ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వంతెన కోసం ఇష్టాను సారంగా నిర్మాణాలు కూల్చడం తగదన్నారు. మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ వజ్రేశ్‌యాదవ్‌లు అసమర్థతమైన వ్యాఖ్యలు చేయడంపై ఆయన ఫైర్ అయ్యారు. సుధీర్‌రెడ్డి 5 సంవత్సరాలు అధికారపార్టీ ఎమ్మెల్యేగా ఉండి వంతెన నిర్మాణంపై చొరవ తీసుకోకుండా బిజెపిని విమర్శించడం హాస్యస్పదమని, కాంగ్రెస్‌పార్టీకి అనుకోకుండా లభించిన అధికారాన్ని చూసుకొని నేతలు విర్రవీగుతున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన భూసేకరణ చట్టం-2013 ప్రకారం మార్కెట్ ధరలకు 3 రెట్లు నష్టపరిహారం చెల్లించాల్సీ ఉండగా కాంగ్రెస్ పార్టీ నేతలు మాత్రం చట్టాన్ని అమలు చేయకుండా బాధితులకు పరిహారం విషయంలో న్యాయం చేయకుండా కట్టడాలు కూల్చివేయించడం దారుణమన్నారు. అధికారమే పరమావధిగా కుమ్మక్కై రాజకీయాలు చేసే కాంగ్రెస్, బిఆర్ఎస్‌పార్టీ నాయకులు ఉన్నారని ప్రజాసమస్యలపై నిటారుగా నిలబడి పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ బిజెపియే ఆయన పునరుద్ఘాటించారు. ఈసమావేశంలో సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మున్సిపల్ బిజెవైఎం అధ్యక్షులు కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి, బిజెపి నాయకులు, బాధితులు పాల్గొన్నారు.

శామీర్‌పేట పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

శామీర్‌పేట, డిసెంబరు 21, ప్రభాతవార్త

శామీర్‌పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు గణితశాస్త్రంలో (విద్యావైజ్ఞానిక) ప్రదర్శనలు నిర్వహించారు. శనివారం శామీర్‌పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితశాస్త్ర కోవిధులు శ్రీనివాస రామానుజం జయంతి సందర్భంగ ఆయన చిత్రపటానికి పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు డి.వేణు పూలమాలలు వేసి విద్యార్థుల ప్రదర్శనలను ప్రారంభించారు. శ్రీనివాస్ రామానుజం సూచించిన గణితశాస్త్ర భావనలు, సూత్రాలను, సిద్ధాంతాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఆయన ఆశయ సాధనకు విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. ఈ ప్రదర్శన కార్యక్రమంలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు గణితశాస్త్రంలో వాటిని చార్టుల ద్వారా, పరికరాల ద్వారా తయారు చేసిన ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థులతో పాటు పేరెంట్స్ కూడ పాల్గొని తిలకించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.వేణు, ఉపాధ్యాయులు, మాజీ సర్పంచు బి.కిషోర్‌యాదవ్, పేరెంట్, పూర్వ విద్యార్థి డిజి నరేంద్రప్రసాద్,పలువురు పేరంట్స్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. ఈ విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శన కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాటు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, దివ్యజ్యోతి స్కూల్ విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు. హైస్కూల్ ఉపాధ్యాయులు అర్చన, ప్రసన్న, రాజు, మురళి, గోపాల్‌చారి, పలువురు పాల్గొనటం జరిగింది.

యూటీఎఫ్ మహా సభలను విజయవంతం చేయండి

షాద్‌నగర్, డిసెంబరు 21 ప్రభాతవార్త : ఈనెల 29, 29, 30వ తేదీల్లో నల్గొండ జిల్లాలో జరిగే యూటీఎఫ్ మహాసభలకు ఉపాధ్యాయులు పెద్దఎత్తున హాజరై విజయతంతం చేయాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నర్సింలు, మండల అధ్యక్షుడు చంద్రశేఖరన, ప్రధాన కార్యదర్శి బిజిలి సత్యం కోరారు. శనివారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మహాసభలకు సంబంధించిన గోడ పత్రికలను ఎంపీడీవో బన్సీలాల్, మండల ఎంఈవో మనోహర్ చేతుల మీదుగా విడుదల చేశారు. మహాసభలకు ప్రముఖ రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్, ఆంధ్రజ్యోతి పూర్వపు సంపాదకులు శ్రీనివాస్‌లు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ మహాసభల్లో విద్యా వ్యవస్థపై ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సౌకర్యాలపై, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చలు జరిపి ఈ సమస్యల పరిష్కారం కోసం యూటీఎఫ్ ముందడుగు వేయనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫన నాయకులు బాలయ్య, వేణు, కృష్ణ, లక్ష్మీదేవమ్మ, శేఖరన గౌడ్, అరుణ పాల్గొన్నారు.

విద్యార్థులు తయారు చేసిన వంటకాలు

బొంరాస్‌పేట్,డిసెంబరు 21,ప్రభాతవార్త : తల్లిదండ్రులు ఉప

స్వామివారికి ప్రత్యేక పూజలు

ఎస్‌పిగా పదోన్నతి పొందిన మల్లారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

కొమురవెల్లి, డిసెంబరు 21, ప్రభాతవార్త: సిద్ధిపేట జిల్లా అడిషనల్ డిసిపిగా పనిచేసిన సురుకంటి మల్లారెడ్డి ఎస్‌పిగా పదోన్నతి పొందడంతో శనివారం మండలకేంద్రంలోని శ్రీకొమురవెల్లి మల్లికార్జునస్వామిని దర్శించుకొని ప్రత్యేకపూజలు చేశారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం, ప్రసాదం, స్వామివారి చిత్రపటాన్ని అందించారు. కార్యక్రమంలో ఆలయ ఎఈవో బుద్ధి శ్రీనివాస్, పర్యవేక్షకులు శ్రీరాములు, సురేందర్‌రెడ్డి, ఎస్ఐ రాజు తదితరులు పాల్గొన్నారు.

అలాగే బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు, రాష్ట్ర షీప్ అండ్ గోట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీచైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ దంపతులు డాక్టర్ దూదిమెట్ల రాజేశ్వరి యాదవ్‌లు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. బిఆర్ఎస్ హయాంలో స్వామివారి ఆలయం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆత్మవిశ్వాసంతో పని చేయాలన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు జింకాల పర్వతాలు యాదవ్, ఏర్పుల మహేష్ తదితరులు ఉన్నారు.

కురుమసంఘం నూతన కార్యవర్గం

నూతన కార్యవర్గం దృశ్యం

చిన్నకోడూరు, డిసెంబరు 21, ప్రభాతవార్త: చిన్నకోడూరు మండల కురుమసంఘం అధ్యక్షులుగా రెండోసారి అక్కి సంతోష్ శనివారం నియామకమయ్యారు. ఉపాధ్యక్షులుగా కర్రె తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా కుండె తిరుపతి, కార్యదర్శిగా యాద సంపత్, కోశాధికారిగా రాగుల రవి, సలహాదారులుగా పేర్ని నరసింహులు, కార్యవర్గ సభ్యులుగా సాయిల్ల వెంకటి, ఎగుర్ల కొమురయ్య, కన్నాపురంనఎల్లయ్య. పిరెల్లి తిరుపతిలు నియామకమయ్యారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు ఎలుకపెల్లి మొండయ్య, కురుమసంఘం సభ్యులు, గ్రామ శాఖాధ్యక్షులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతిలో క్రీడాపోటీల ముగింపు

ఘట్‌కేసర్, డిసెంబరు 21, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్ మున్సిపల్ కొండా పూర్‌లోని సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన బ్లాక్ స్థాయి క్రీడాపోటీలు ముగిసాయి. నెహ్రూ యువకేంద్రం సహకారంతో జరిగిన పోటీల్లో జిల్లాస్థాయి 8 కళాశాలల నుంచి విద్యార్థులు వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్, 100మీటర్ల పరుగుపందెం వంటి విభాగాల్లో ఉత్తమ ఆట తీరును ప్రదర్శించారు. క్రీడాపోటీలను సంస్కృతి కళాశాల డైరక్టర్ డాక్టర్ మల్లాది రమాకాంత్‌రెడ్డి ప్రారంభించారు. ఆయాపోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రిన్సిపాళ్ల చేతులమీదుగా ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను అంద జేశారు. వాలీబాల్ బాలురవిభాగంలో కెపిఆర్ఐటి గెలుపొందగా విబిఐటి రన్నరప్‌గా నిలిచింది. కబడ్డీ బాలికలవిభాగంలో విజ్ఞాన్ ఉమెన్స్ కళాశాల విజయం సాధించగా సంస్కృతి కళాశాల రన్నరప్‌గా వచ్చింది. బ్యాట్మింటన్ బాలురవిభాగంలో సంస్కృతి ఫార్మసీ గెలుపొందగా విబిఐటి రన్నరప్‌గా నిలిచింది. బ్యాడ్మింటన్ బాలికల విభాగంలో సంస్కృతి గెలుపొందగా విజ్ఞాన్ ఉమెన్స్ రన్నరప్‌గా నిలిచింది. 100మీటర్ల పరుగు బాలికలవిభాగంలో ప్రథమస్థానంలో సంస్కృతి, ద్వితీయస్థానంలో విజ్ఞాన్ ఉమెన్స్, 100మీటర్ల పరుగు బాలురవిభాగంలో ప్రథమస్థానంలో విబిఐటి రాగా ద్వితీయస్థానంలో కెపిఆర్ఐటి కళాశాలలు గెలుచుకున్నాయి.

విద్యతో పాటు అన్నిరంగాల్లో రాణించాలి

ప్రధానోపాధ్యాయులు క్రాంతికుమార్

కొడంగల్,డిసెంబర్ 21ప్రభాతవార్త విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇల్లూరి క్రాంతికుమార్ అన్నారు.శనివారం మండల పరిధిలోని హుస్సేన్‌పూర్ ప్రాథమిక పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించి పిల్లలతో వంట ఎలా చేయాలో నేర్పించారు.పిల్లలకు ఆర్మీలో మాదిరిగా అన్ని రంగాల్లో శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగా వంటలు ఎలా తయారు చేయాలనే దానిపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.చిన్నారులు ఉత్సాహంగా పోటీపడి మరి తమ చేతులతో వంటలను ఎంతో రుచికరంగా తయారు చేసి అబ్బురపరిచారు.ప్రైవేట్ పాఠశాలల్లో అధికంగా నిర్వహించే ఇలాంటి కార్యక్రమాన్ని రాష్ట్రంలోనే సర్కారు బడిలో నిర్వహించడం ఎంతో సంతృప్తినిస్తోందన్నారు.ఫుడ్ ఫెష్టివల్‌లో భాగంగా తరగతి వారిగా ఒక్కో విద్యార్థి ఎంతో ఆసక్తితో పాల్గొన్నారు.సమీపంలోనే వంటలను ప్రదర్శనంగా పెట్టారు.కార్యక్రమం ద్వారా విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు పోషక ఆహారం గురించి వివరించడం జరిగిందన్నారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు సంధ్య,విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీనివాస్ యాదవ్‌కు పలువురి పరామర్శ

తలకొండపల్లి,డిసెంబర్ 21ప్రభాతవార్త తలకొండపల్లి మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ తండ్రి విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ది. జంగయ్య గారు ఇటీవల మరణించారు.ఈ రోజు వెల్జాల్ గ్రామంలో శ్రీనివాస్ యాదవ్ గారిని పూలె, అంబేద్కర్ జాతర వ్యస్థాపకులు జి .సుధాకర్ ఎంపీటీసీ ల సంగం మాజీ అధ్యక్షులు జోగు రమేష్ ,ప్రెస్ క్లబ్ మండల్ అధ్యక్షలు ధర్వుల శంకర్, అరుణాచల ఇన్ఫ్రా డేవోలపర్స్ అధినేత నెల్లూరి సత్యనారాయణ, మరియు అంగన్వాడీ సూపర్ వైజర్ తిరుమల,మరియు శ్రీధర్ రెడ్డి,సినిమాటోగ్రాఫర్ మాచర్ల రమణ, వేరువేరుగా పరామర్శించి వారి తండ్రి జంగయ్య చిత్ర పటానికి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో భాస్కర్,విజయ్ కుమార్,గోవర్ధన్ గౌడ్,అభిలాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

చౌడమ్మగుట్ట ఆంజనేయస్వామి దేవాలయంలో పల్లకి సేవ

షాద్‌నగర్, డిసెంబరు 21 (ప్రభాతవార్త) : రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సోలీపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. ఆంజనేయ స్వామి విగ్రహానికి పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ జయజయ రామ అంటూ ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్దఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు, భజనలతో ఆలయంలో శ్రీరామ నామస్మరణ మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతి రావు, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. షాద్‌నగర్ పట్టణానికి చెందిన తాడిశెట్టి నవీన్ కుమార్, వారి కుటుంబ సభ్యులు దేవాలయ ఆవరణలో అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎంపీపీ వన్నాడ ప్రకాష్ గౌడ్, పులిమామిడి శ్రీశైలం గౌడ్, యంసాని నరసింహులు, గూడె వసంతరావు, గూనెల్లి రమేష్, అశోక్ గౌడ్, బాల్‌రెడ్డి, సికేరా రమేష్, జి.సతీష్, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, మంచిరేవుల అశోక్, రఘునందన్ రెడ్డి, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య యాదవ్, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, ప్రవీణ్ గౌడ్, పద్మ వెంకటేష్ పాల్గొన్నారు.

గ్రామ కార్యదర్శిపై చర్యలు తీసుకోండి

ఎంపిడిఓ కార్యాలయంలో ఫిర్యాదు

గ్రామ కార్యదర్శిపై ఫిర్యాదు ఇస్తున్న దృశ్యం

పటాన్‌చెరు, డిసెంబరు 21, ప్రభాతవార్త: సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం లోని రాళ్లకత్వ గ్రామపరిధిలో సర్వేనెంబర్ 286 అసైన్ భూముల్లో గత కొన్నిరోజుల కింద లావణ్యప్రసాద్ రాజ్‌మహి కన్స్ట్రక్షన్ వేగం ఇన్ఫ్రా యజమానులకు క్రషర్ నిర్మాణ పనులకు అనుమతులు ఇచ్చారా అని సమాచార చట్టం కింద పూర్తి వివరాలు గ్రామస్థులు గ్రామ కార్యదర్శిని అడిగితే మాదృష్టికి ఎటువంటి అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోలేదు గ్రామపంచాయతీ కార్యాలయం నుండి ఎటువంటి పర్మిషన్ అనుమతులు ఇవ్వలేదని గ్రామకార్యదర్శి వ్రాతపూర్వకంగా వివరణ ఇచ్చారు. కానీ హైకోర్టులో కేసు నడుస్తున్న మహి కన్స్ట్రక్షన్ సంస్థకి గ్రామపంచాయతీ నుండి ఎన్‌ఓసి ఇచ్చింది, ఎలా ఇచ్చావని కార్యదర్శిపై గ్రామస్థులు తీవ్రంగా మండిపడ్డారు. సమయానికి గ్రామపంచాయతీ కార్యాలయానికి రావడం లేదు. అలాగే ప్రజలసమస్యలు చెప్పుకుంటే నిర్లక్ష్యం చేస్తూ సమస్య పరిష్కరించకపోవడం లేదంటూ గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గ్రామకార్యదర్శిపై గ్రామస్థులందరూ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిన్నారం మండలం ఎంపిడివో కార్యాలయంలో పిర్యాదు చేశారు. ఈకార్యక్రమంలో రాళ్లకత్వ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

డ్రగ్స్, సైబర్‌నేరాలపై అవగాహన

చందాపూర్ గ్రామంలో అవగాహన కల్పిస్తున్న దృశ్యం

చిన్నశంకరంపేట, డిసెంబరు 21, ప్రభాతవార్త: డ్రగ్స్, సైబర్‌నేరాలపై అవగాహన ఉండాలని చిన్నశంకరంపేట ఎస్ఐ నారాయణగౌడ్ అన్నారు. మండల పరిధిలోని చందాపూర్ గ్రామంలో శనివారం రాత్రి పోలీసు కళా బృందం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు, గుట్కాలు ప్రమాదకరమన్నారు. విద్యార్థులు ఇంటర్‌నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. బ్యాంక్ ఖాతా, ఏటిఎం పిన్ నెంబర్లు, ఓటిపి వివరాలు చెప్పవద్దన్నారు. ఆశచూపిస్తే వాటికి ఆకర్షితులు కావొద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు డ్రైవింగ్ చేయవద్దని, ట్రాఫిక్‌రూల్స్ పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఘనంగా గణిత దినోత్సవం

గణిత దినోత్సవం జరుపుకున్న ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు

నర్సాపూర్, డిసెంబరు 21, ప్రభాతవార్త: శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని నర్సాపూర్ మండలపరిధిలోని జక్కపల్లిలోగల తెలంగాణ మోడల్‌స్కూల్‌లో శనివారం గణితదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘననివాళులు అర్పించి గణితదినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ శ్రీవాణి, గణిత ఉపాధ్యాయులు వెంకటరత్నం, సుయోధన రావు, శివకుమార్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

బాలల సంరక్షణ అందరి బాధ్యత

ధారూరు, డిసెంబరు 21, ప్రభాతవార్త: బాలలను సంరక్షించే బాధ్యత అందరిపై ఉందని జిల్లా బాలల సంక్షేమసమితి చైర్పర్సన్ వెంకటేశం, ఎస్సై వేణుగోపాల్ గౌడ్ అన్నారు. శనివారం మండలపరిధిలోని స్టేషన్ ధారూర్ ప్రాథమిక ఉన్నతపాఠశాలలో జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. యువత ఆలోచనావిధానంలో మార్పు రావాలని, గ్రామంలో పిల్లలందరూ రక్షణ, సంరక్షణ పొందేవిధంగా పాఠశాలలో, గ్రామంలో చైతన్య కార్యక్రమం చేపట్టాలన్నారు. ఎస్సై మాట్లాడుతూ, 18సంవత్సరాల లోపు బాలలను వేధింపులకు గురిచేస్తే ఫోక్సో చట్టం ప్రకారం కేసు నమోదుచేస్తామని హెచ్చరించారు. బాలలను గౌరవించే సమాజం కోసం కృషిచేయాలని సూచించారు. బాలలకు ఎలాంటి సమస్యలు ఉన్నా, డయల్ 100, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు ఫోన్‌చేసి తెలపాలన్నారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాసరెడ్డి, ఐసిపిఎస్ ఇంచార్జ్ శ్రీకాంత్, సోషల్‌వర్కర్ వనమాల, చైల్డ్‌లైన్ జిల్లా కోఆర్డినేటర్ రాజునాయక్, మహేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ శాంతాబాయి, ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్, పంచాయతీకార్యదర్శి రాజేష్, అంగన్వాడిటీచర్ సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడి ఎన్నిక

పెద్దేముల్, డిసెంబరు 21, ప్రభాతవార్త: పెద్దేముల్ మండల రేషన్‌డీలర్ల సంఘం అధ్యక్షుడిగా తట్టెపల్లి అంజయ్య ఏకగ్రీదంగా ఎన్నికయ్యారు. శనివారం పెద్దేముల్ మండలకేంద్రంలో మండల రేషన్‌డీలర్ల సంఘం నూతన అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకున్నారు. మండల రేషన్‌డీలర్ల సంఘం అధ్యక్షుడిగా తట్టెపల్లి అంజయ్య, ఉపాధ్యాక్షుడిగా రుక్మాపూర్ రాచయ్య, ప్రధాన కార్యదర్శిలుగా శ్రీనివాస్, నందు, సలహాదారులుగా వరలక్ష్మి ఉపేందర్‌లు ఎన్నికయ్యారు. నూతన రేషన్‌డీలర్ల సంఘం కార్యవర్గాన్ని మండల తహసీల్దార్ వెంకటేష్‌ప్రసాద్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు తట్టెపల్లి అంజయ్య మాట్లాడుతూ డీలర్ల సమస్యలను పరిష్కరించడానికి తనవంతు కృషిచేస్తానని అన్నారు.

బిసి సంక్షేమసంఘం అధ్యక్షుడి నియామకం

ఘట్‌కేసర్, డిసెంబరు 21, ప్రభాతవార్త: జాతీయ బిసి సంక్షేమ సంఘం ఘట్‌కేసర్ మండలాధ్యక్షులుగా మెడబోయిన సంజీవ నియమితులయ్యారు. ఈమేరకు ఆసంఘం జిల్లా అధ్యక్షులు గోపు బాల్‌రాజ్ ఆధ్వర్యంలో సంజీవ హైదరాబాద్‌లోని ఎంపి ఆర్.కృష్ణయ్యను కలిశారు. ఈసందర్భంగా కృష్ణయ్యను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. బిసి సంక్షేమ సంఘం మండలాధ్యక్షులుగా సంజీవ ముదిరాజ్‌ను నియమించి పత్రాన్ని అందజేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడకు చెందిన సంజీవ బిసి సమస్యలపై చురుకుగా స్పందించి పనిచేస్తుండటంతో ఆయనకు మండల బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ఈసందర్భంగా సంజీవ మాట్లాడుతూ బిసిల సమస్యలపై పోరాటం చేసేందుకు అందరితో కలిసి సమన్వయ ంతో పనిచేస్తానని తెలిపారు.

గణిత నమూనాల ప్రదర్శన

గణిత నమూనాల ప్రదర్శనను పరిశీలిస్తున్న మండలవిద్యాధికారి యాదగిరి

వెల్దుర్తి, డిసెంబరు 21, ప్రభాతవార్త: వెల్దుర్తి మండల పరిధిలోని కుకునూరు గ్రామ ఉన్నతపాఠశాలలో శనివారం జాతీయ గణితదినోత్సవం పురస్కరించుకొని గణిత నమూనాలను విద్యార్థుల చేత ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక మండల విద్యాధికారి యాదగిరి పాఠశాలను సందర్శించి విద్యార్థులు తయారుచేసిన బీజగణితం, క్షేత్రమితి, ఏకగణిత నమూనాలను ఆయన పరిశీలించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీతారామ్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో పోచమ్మ జాతర

పోచమ్మ జాతర ఉత్సవాలకు ముస్తాబైన పోచమ్మ ఆలయ దృశ్యం

నర్సాపూర్, డిసెంబరు 21, ప్రభాతవార్త: నర్సాపూర్ మండల పరిధిలోని అచ్చంపేట గ్రామంలో శ్రీముత్యాలమ్మ శీతలమాత పోచమ్మ జాతర ఈనెల 23 నుండి 26 వరకు నాలుగు రోజులపాటు పోచమ్మ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈమేరకు పోచమ్మ జాతర ఉత్సవాల్లో బాగంగా ఈ నెల 23న సోమవారం ఆలయ పూజారి హరిప్రసాద్ శర్మ వేదమంత్రోచ్చాటనల మధ్యన అమ్మవార్లకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు, 24న మంగళవారం శ్రీపోచమ్మ కళ్యాణం, బోనాల ఊరేగింపు, 25న బుధవారం అగ్నిగుండాలు, బండ్ల ఊరేగింపు, గొర్రె పొట్టేళ్ల బండి ఊరేగింపు, కోలాట ప్రదర్శన, 26న గురువారం పాచిబండ్ల ఊరేగింపు, పోతరాజు గావుపట్టుట, శ్రీప్రసన్న కోలాట మండలిచే కోలాట ప్రదర్శన వంటి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ పోచమ్మ జాతర ఉత్సవాలకు పరిసర గ్రామాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

మండల పరిషత్ విధులపై విద్యార్థులకు అవగాహన

ఆదర్శ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

చిన్నశంకరంపేట, డిసెంబరు 21, ప్రభాతవార్త: ప్రభుత్వ పథకాల లబ్దిదారుల గుర్తింపునకు మండలపరిషత్ కార్యాలయం కీలకంగా పనిచేస్తుందని ఎంపిడివో దామోదర్ తెలిపారు. శనివారం చిన్నశంకరంపేట ఆదర్శ పాఠశాల ఐటి విద్యార్థులకు మండల పరిషత్ కార్యాలయం విధులపై అవగాహన కల్పించారు.

హోంమంత్రి అమిత్‌షా వ్యాఖ్యలపై నిరసన

టేక్మాల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

టేక్మాల్, డిసెంబరు 21, ప్రభాతవార్త: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలపై శనివారం మండలకేంద్రమైన టేక్మాల్‌లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కేంద్రమంత్రి అమిత్‌షాను పదవి నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని ఆదర్శ యువజనసంఘం కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీనాయకులు టేక్మాల్ మండల కేంద్రములో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన చిత్రపటాన్ని దగ్ధం చేశారు. అంబేద్కర్ పేరును అవమానిస్తూ పార్లమెంట్‌లో మాట్లాడడం భారతదేశ ప్రజలను అవమానించడమేనని, కేంద్రమంత్రి అమిత్‌షా యావత్ భారతప్రజలకు క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప, టేక్మాల్ సొసైటీ చైర్మెన్ యశ్వంత్‌రెడ్డి, నాయకులు, పాపయ్య, నాయికోటీ భాస్కర్, చింత రవి, సుధాకర్, యంఏ సలీం, గోవిందచారి, అవినాష్, సాయిబాబా, ఆదర్శ యువజనసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అద్వితీయమైన మేధావి శ్రీనివాస రామానుజన్

పెద్దేముల్, డిసెంబరు 21, ప్రభాతవార్త: భారతదేశ కీర్తిని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన అద్వితీయమైన గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ అని మండల విద్యాదికారి నర్సింగ్‌రావు అన్నారు. శనివారం పెద్దేముల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణితదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా యంఈఓ నర్సింగ్‌రావు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ విద్యార్థులందరికి ఆదర్శప్రాయమని అన్నారు. ప్రధానోపాధ్యాయులు సునీత మాట్లాడుతూ గణితంలో ప్రతిభను పెంచుకోవడం ద్వారా భవిష్యత్తులో ఎన్నో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఏకాగ్రతను పెంచుకోవడంలో గణితం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రంగోలి, క్విజ్, గణితమేళాలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. గణిత ఉపాధ్యాయులు శ్రీధర్‌కు, రాధకు సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ద్యావరి నరేందర్‌రెడ్డి, నజీర్,అనిత శిరీష, జయశ్రీ, అప్పల నాయుడు, ప్రతిభ, సవిత పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం కృషి

ఘట్‌కేసర్, డిసెంబరు 21, ప్రభాతవార్త: రైతులసంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఘట్‌కేసర్ ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని ఆచార్యఎన్‌జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరిగిన రైతుదినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. డైమండ్ జూబ్లీ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ, సహకారశాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఘట్‌కేసర్ మండల రైతుబంధుసమితి మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డితో పాటు రైతులసంఘాల సభ్యులు కలిశారు. రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రైతాంగానికి అవగాహన కల్పించాలని మంత్రి తుమ్మల సూచించినట్లు తెలిపారు. ఆయన వెంట కొంతం నర్సింహ్మారెడ్డి, శ్రీనివాసరాజు, పెంటారెడ్డి ఉన్నారు.

దూళిమిట్ట పాఠశాలలో ఆహారదినోత్సవం

దూళిమిట్ట, డిసెంబరు 21, ప్రభాతవార్త : దూళిమిట్ట మండలకేంద్రం లోని ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఆహారదినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రతినెల నిర్వహిస్తున్న పేరెంట్, టీచర్స్ సమావేశంలో (పిటియం)లో భాగంగా ఈకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రాధానోపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లలు ఎదుగుతున్న దశలో పోషకవిలువలతో కూడిన పౌష్టికాహారము అందించడం చాలా ముఖ్యమని, శరీరానికి పిండిపదార్థములు, మాంసకృతులు, కొవ్వులు, మిటమిన్స్ అవసరమని విద్యార్థులకు, తల్లిదండ్రులకు వివరించారు. ఆయాతరగతుల విద్యార్థినీ విద్యార్థుల తల్లులు స్వయంగా తయారుచేసిన నువ్వుల కాజులడ్డు, పల్లి పట్టి, మిక్స్‌డ్ వెజిటేబుల్ రైస్, సర్వపిండి తదితర పౌష్టికాహార పదార్థాలను ప్రదర్శించిన అనంతరం పోషకవిలువల గురించి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిలుక వెంకటయ్య, కక్కెర్ల నాగరాజు, మానుక శ్రీనివాస్, వంగ శ్రీనివాస్‌రెడ్డి, ఇర్రి రాజిరెడ్డి, గొట్టిపర్తి భాస్కర్, నాగులపల్లి రాములు, నిమ్మ సురేందర్‌రెడ్డి, పిడిశెట్టి నరేష్, వెగ్గలం సతీష్, కుమార్, సుమలత, సులోచన తదితరులు పాల్గొన్నారు.

గణితశాస్త్ర దినోత్సవ వేడుకలు

నర్సాపూర్, డిసెంబరు, 21, ప్రభాతవార్త: నర్సాపూర్ సమీపంలోని విష్ణు ఉన్నతపాఠశాలలో శనివారం శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకొని జాతీయ గణితదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఓ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఫర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.రమేష్, బివిఆర్ఐటి గణిత అధ్యాపకుడు డాక్టర్ మహేందర్‌లు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు గణితశాస్త్ర ఆవశ్యకత ప్రయోజనాల గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. అనంతరం గణితశాస్త్ర గొప్పతనాన్ని తెలియజేస్తూ 1వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులు అంకెలు, గణిత గుర్తులను తెలియజేసే వివిధరకాల కృత్యాలను ప్రదర్శించారు. ఈప్రదర్శనలు పలువురిని అలరించాయి. అంతేగాక విద్యార్థులకు క్విజ్‌పోటీలు నిర్వహించి ఉత్తమప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ జామి, వైస్‌ప్రిన్సిపాల్ విశ్వనాథ్, గణిత ఉపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ఈమేరకు విష్ణు ఉన్నత పాఠశాలలో ఈకార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

నూతన బిజెపి బూత్ కమిటీ

కొల్చారం, డిసెంబరు 21, ప్రభాతవార్త: కొల్చారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామ నూతన బిజెపి బూత్‌కమిటీని మండల పార్టీ అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో శనివారం నియమించడం జరిగింది. రాంపూర్ గ్రామ 5వ బూత్‌కమిటీ అధ్యక్షులుగా ఆకుల కృష్ణ, సెక్రటరీగా చాకలి గోపి, లబర్థి ప్రముఖ్‌గా నెల్లి కృష్ణ, మన్ కీ బాత్ ప్రముఖ్‌గా పొడిచన్‌పల్లి శేఖర్, వాట్సాప్ ప్రముఖ్‌గా దకమ్మ శేఖర్, బిఎల్ఏ 2 ప్రముఖ్‌గా చాకలి యాదగిరిలను నియమించడం జరిగింది. ఈకార్యక్రమంలో రాంపూర్ ఎంపిటిసి సామల మమత యాదగిరి, మండల ప్రధాన కార్యదర్శి గుండు నాని, గొల్ల శివకుమార్, దకమ్మ రవి, కాశం వెంకట్, ఉసికె నర్సింలు, కుమ్మరి ప్రసాద్, కుమ్మరి మ

ఫుడ్ ఫెస్టివల్ పాల్గొన్న విద్యార్థినిలు

కురిమిద్ద పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

యాచారం,డిసెంబరు 21 ప్రభాతవార్త పోషక ఆహారం గురించి విద్యార్థులకు అవగాహన కలిగించడానికి ఫుడ్ ఫెస్టివల్ చక్కగా ఉపయోగపడుతుందని కురిమిద్ద ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తు పాండురంగారెడ్డి అన్నారు. శనివారం కుర్మిద్ద ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ పోషక ఆహారం గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కురిమిద్ద ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తు పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ పోషికారం అవగాహన కలిగి ఆహార అలవాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో ఆహారపు అలవాట్లు మారుతుండడం వలన అనేక అనారోగ్యాలకు గురి అవుచు న్నారని అన్నారు. చక్కటి సమతుల ఆహారం తీసుకోవడం వలన అరోగ్యంగా జీవించ వచ్చని, సాంప్రదాయ వంటకాలలో, చిరు ధాన్యాలలో పోషకాలు సంవృద్ధిగా ఉంటాయని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు స్వప్న, శ్రీనివాస్, అశోక్, వీరమణి, శోభారాణి తదితరులు పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు స్వప్న, శ్రీనివాస్, అశోక్, వీరమణి, శోభారాణి పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయులకు సన్మానం

ఇబ్రహీంపట్నం, డిసెంబరు 21, ప్రభాతవార్త గత విద్యా సంవత్సరం పదవతరగతి పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధింపజేసిన ఉపాధ్యాయ వర్గానికి శ్రీ చైతన్య స్కూల్ లో ఛైర్మన్ మల్లెంపాటిపాటి శ్రీధర్, డైరెక్ట్రెస్ శ్రీవిద్య,జోనల్ ఎజియం సయ్యద్ ఖాశిం అలీ సహకారంతో మంగళవారం ఇబ్రహింపట్నం శ్రీ చైతన్య స్కూల్లో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. 202324లో తమ స్కూల్‌కి అత్యధిక సంఖ్యలో సగటు జిపిఏ సాధించినందుకు మండల,జోనల్ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపినందుకు యాజమాన్యం నగదు అవార్డు ప్రకటించగా ఉపాధ్యాయులకు శాలువ,బహుమతులను ఇచ్చి ఘనంగా సన్మానించడం ఈ డీన్ రాకేష్, టెన్త్ ఇంచార్జ్ అహ్మద్, క్లాస్ ఉపాధ్యాయురాలు శ్రావణి, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సైఅబ్దుల్ గఫార్‌కు సన్మానం

కోట్‌పల్లి,డిసెంబరు 21,ప్రభాతవార్త; కోట్‌పల్లి మండల కేంద్రంలో నూతనంగా కోట్‌పల్లి ఎస్సైగా అబ్దుల్‌గఫార్ బాధ్యతలు చేపట్టడంతో కోట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి శనివారం నాడు పోలీసు స్టేషన్‌లో మర్యాద పూర్వకంగా కలిసి అయనను సన్మానించారు. ఈకార్యక్రమంలో కోట్ పల్లి మాజీ సర్పంచులు శివనందం, మాజీ ఉప సర్పంచు రియాజోద్దిన్, నాయకులు నక్కల బందయ్య, యువ నాయకులు దినేష్, బండి నర్సిములు, చిత్రశేఖర్, అక్రమ్, పద్మారావు, క్రిష్ణయ్య, నర్సిములు, మారేపల్లి ఎల్లయ్య, అసిఫ్, సలీం, హైమద్, గోరేపాష, సంకు బాలయ్య, తదితరులు ఉన్నారు,

కోట్‌పల్లిలో ఇందిరమ్మ ఇంటింటి సర్వే

ఇంటింటి సర్వే చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కోట్‌పల్లి,డిసెంబరు 21,ప్రభాతవార్త; కోట్‌పల్లి మండల కేంద్రంలో శనివారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి ఇందిరమ్మ ఇంటి సర్వే చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ. గతంలో ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తులు చేసుకున్నారో వారి ఇంటింటికి వెళ్లి అర్హులైన వారిని గుర్తించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కోట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్కల బందయ్య, మాజీ సర్పంచు నక్కల విజయలక్ష్మి, శివనందం, మాజీ ఉప సర్పంచు రియాజోద్దిన్, యువ నాయకులు దినేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

కొడంగల్‌లోనే స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించాలి -ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ముత్యప్ప

కొడంగల్,డిసెంబర్ 21ప్రభాతవార్త

కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని నాలుగు మండలాల ఉపాధ్యాయులు కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోనే కాంప్లెక్స్ సమావేశం నిర్వహించాలని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ముత్యప్ప డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం జిల్లా విద్యాధికారికి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గంలోని నాలుగు మండలాలోని ఉన్నత పాఠశాలల్లో సుమారు 40 మంది ఆంగ్ల ఉపాధ్యాయులు ఉన్నారని,ఆయా నియోజకవర్గాలు పరిగి,తాండూర్,వికారాబాద్‌లోని ఉపాధ్యాయులకు ఆయా నియోజకవర్గ కేంద్రాల్లోనే స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్‌లు నిర్వహించి కొడంగల్ నియోజకవర్గంలోని నాలు మండలాల్లోని ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు పరిగిలో కాంప్లెక్స్ మీటింగ్ పెట్టడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. దూర వ్యయ భభారాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా అధికారులు సీఎం నియోజకవర్గంపైన వివక్ష చూయించకుండా ఈనెల 27,28 తేదిల్లో జరుగనున్న స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్‌లను కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోనే నిర్వహించాలని జిల్లా విధ్యాధికారికి అందించిన వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి శివరాజ్,జిల్లా ఆడిట్ కన్వీనర్ ఎఫ్.నర్సిములు తదితరులు ఉన్నారు.

ఘనంగా తెలంగాణ ఆహారోత్సవం

జిల్లెడు చౌదరిగూడ, డిసెంబరు 21,ప్రభాతవార్త: జిల్లెడు చౌదరిగూడ మండలంలోని చౌదరిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం తెలంగాణ ఆహారోత్సవ కార్యక్రమాన్ని ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆహారాన్ని తీసుకువచ్చి ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు సునీత, సుశీల, శంకర్, నరేందర్, వాణి, పార్వతి, కుశలయ్య, సబితా, భాను, కళ్యాణి, శ్రీనివాసులు, ఎజాజ్‌ఆలీ, రాణి తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

తలకొండపల్లి ,డిసెంబరు 21 ప్రభాతవార్త తలకొండపల్లి మండలం చంద్రధన గ్రామంలో గతవారం బంగరిగల్ల యాదయ్య అనే వ్యక్తి మృతి చెందాడు ఈరోజు పల్లె దవాఖాన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 4000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పల్లెదవ ఖానా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

లక్ష్మీ వెంకటేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ.5,3080

తలకొండపల్లి ,డిసెంబరు 21 ప్రభాతవార్త ఈరోజు రాంపూర్ గ్రామ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈరోజు స్వామివారి ఉండి లెక్కించడం జరిగింది. ఉండే ఆదాయం మొత్తం 53080 రూపాయలు స్వామి వారి ఉండి కలెక్షన్ రావడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జిల్లెల్ల పవన్ కుమార్ రెడ్డి గారి చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి. గ్రామ మాజీ సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి గారు గుడి ఇవో స్నేహలత గారు వైస్ చైర్మన్ అమృత గారు డైరెక్టర్లు స్వామి గౌడ్ గారు వెంకటయ్య గారు యాదయ్య గారు జంగిల్ గారు గుడి ప్రధాన అర్చకులు నరసింహ చారి గారు గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ శ్రీనివాస చారి గారు మాజీ సర్పంచ్ యాదయ్య గారు మాజీ ఎంపీటీసీ తిక్కల వెంకటయ్య గారు మాజీ ఎంపీటీసీ యాదయ్య గారు మాజీ ఆలయ కమిటీ చైర్మన్ శ్రీశైలం గారు కృష్ణారెడ్డి హరి మోహన్ రెడ్డి సుదర్శన్ రెడ్డి శ్రవణ్ కుమార్ రెడ్డి కుమార్ శివ వెంకటేష్ శివ హరీష్ పర్వతాలు మరియు ఎండోమెంట్ ఆఫీసర్లు మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సీఈఐఆర్ పోర్టల్‌తో ఆరు ఫోన్లు రికవరీ

తలకొండపల్లి ,డిసెంబరు 21 ప్రభాతవార్త తలకొండపల్లి పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న సెల్ ఫోన్లు ట్రేస్ చేసి బాధితులకి అందజేశారు. తలకొండపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీకాంత్ గారి వివరాల ప్రకారం.. తలకొండపల్లికి చెందిన వెంకటమ్మ , అంతారం గ్రామానికి చెందిన కి మార్కండేయ, మిగతా నలుగురు కొద్దిరోజుల క్రితం సెల్ ఫోన్లు పోగొట్టుకున్నారు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోగొట్టుకున్న ఫోన్లను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా స్వాధీనం చేసుకుని బాధితులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి సెల్ ఫోన్లను అందజేశారు. మొబైల్ ఫోన్లు దొంగతనానికి గురైనా పోగొట్టుకున్నా వెంటనే పోలీస్ స్టేషన్లకు వెళ్లి పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. మండల ప్రజలు అపరిచితుల నుంచి సెకండ్‌హ్యాండ్ ఫోన్లు కొనేటప్పుడు పూర్తి జాగ్రత్తలు పాటించాలని, అనుమానం ఉంటే డయల్ 100 కు ఫిర్యాదు చేయాలని కోరారు. దూర ప్రాంతాల్లో ఉన్న ఫోన్లతో పాటు అతి విలువైన ఫోన్లు ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన కానిస్టేబుల్ జాషువా ను ఎస్ఐ అభినందించారు.

పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

మొయినాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త : చిన్నపిల్లలను వారు నడవాల్సిన త్రోవలను క్రీస్తు యేసు సరాలం చేయడానికే ఈ లోకానికి మానవరూపం దరించి వచ్చాడన్నారు, తల్లి,దండ్రులుగా వారిని సక్రమమైన దారిలో నడపాల్సిన బాధ్యత పెద్దలదే అన్నారు, చిన్నపిల్లలదే పరలోకరాజ్యమని క్రీస్తు వారిని హక్కున చేర్చుకున్నాడని గుర్తుచేశారు, మొయినాబాద్ మండలంలోని ఎన్కేపల్లి గ్రామంలోని ప్రియదర్శిని అప్పర్ ప్రైమరీ పాఠశాలను ఈ సుగునా ప్రామాణిక్ స్థాపించారు, వారి యొక్క జ్ఞాపకార్థంగా పాఠశాల చైర్మెన్ రాజప్రవీణ్ ఎచ్ఆర్‌సీ బెనవలేన్స్ ట్రెజరర్, శనివారం ఘణంగా పాఠశాల ప్రాంగణములో క్రిస్మస్‌వేడుకలను నిర్వహించారు, ఈ కార్యాక్రమానికి స్థానిక సంఘ కాపరి జి.విమల్, మోథోడిస్ట్ పాస్టర్, ట్రెజరర్ జీవమని, సిఎంటీసీ పాస్టర్ రెవ.వైమ్ భాస్కర్, హైద్రాబాద్ లేలీడర్ జాన్ కేనేడీ, సలమోన్ చరన్, నవీణ్, రాజు, తధితరులు ఈ కార్యాక్రమానికి హాజరయ్యారు, ఫౌండర్ జ్ఞాపకార్థం నిమిత్తం వారు ప్రారంభించిన పాఠశాలలో క్రిస్మస్ వేడుకలను ఘణంగా నిర్వహించారు, పాఠశాల విద్యార్థులు క్రిస్మస్ సాంటాక్లాస్ వేశాదారణతో చిన్నపిల్లలను ఆడిపాడించి, వారికి చాక్లెట్‌లను ఇవ్వడం హాస్య ప్రదర్శనలు నిర్వహించగా విద్యార్థులు క్రిస్మస్ పాటలు, ఆటలతో చిన్నారులు నృత్యా ప్రదర్శనలను చేసారు, ఈ సందర్భంగా చైర్మెన్ రాజప్రవీణ్ మాట్లాడుతూ బాల్యంలోనే పిల్లలకు చక్కని భవిషత్ కోసం వారిని మంచి క్రీస్తుయేసు కలిగిన ప్రేమ, మార్గంలో పెంచాలని, వారు వారి భవిష్యత్‌లో యువకులుగా పెద్దగా మా రిన తరువాత వారు క్రీస్తు మార్గంలో నుండి తొలిగిపోరన్నారు, ఉపాధ్యాయులు సౌందర్య, సరీత, చనిషా, గ్రామంలోని పెద్దలు,ఎన్కేపల్లి మోథోడిస్ట్ సంఘం సభ్యులు చేవెళ్ల రవిందర్, మాజి ఉప్పసర్పంచ్, ఎమ్ సుకుమార్, డేవిడ్ సన్నీ, అనీల్, సునీల్, జయాకర్, సిఎచ్ రాజేందర్, ఎన్. చిట్టిబాబు, రవిస్యామ్, చేవెళ్ల ప్రభుచరణ్, సిఎచ్ ప్రవీణ్, తధితరులు పాల్గొన్నారు,

దుద్యాలలో జాతీయ గణిత దినోత్సవం

రామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పిస్తున్న ఉపాధ్యాయులు

దుద్యాల,డిసెంబరు 21, ప్రభాతవార్త: భారతీయ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా డిసెంబర్ 22 ను జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటారు. మండల కేంద్రంలోని నేతాజీ విద్యానికేతన్ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. శనివారం విద్యార్థులకు గణిత పరిక్రియలకు సంబంధించి క్విజ్ పోటీలను నిర్వహించారు. క్విజ్ పోటీల వల్ల విద్యార్థులలో వేగం, ఖచ్చితత్వం, సృజనాత్మకత వంటి ఆలోచనలు పెంపొందుతాయని ప్రధానోపాధ్యాయులు రాఘవేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్వేత, రఘు, అన్వర్, సాగరిక, జయశ్రీ, పద్మ పాల్గొన్నారు.

రోడ్డును చూపిస్తున్న కోత్వాల్‌గూడ గ్రామస్తులు

గ్రామానికి రోడ్డు వేయకుండా ఫామ్ హౌస్‌లకు రోడ్డు నిర్మించడం ఏమిటి?

కోత్వాల్ గూడ గ్రామస్తుల ఆందోళన

శంషాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని కోత్వాలు గూడ గ్రామంలో ఐదు వేల మంది జనాభా ఉండగా గ్రామానికి వెళ్లే రోడ్డు అడుగడుగునా గుంతలు పడి అధ్వానంగా మారిందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిరోజు వేలాది మంది రాకపోకలు సాగించే ఈ రోడ్డు ను అధికారులు. ప్రజా ప్రతినిధులు. ప్రభుత్వం పట్టించుకోకుండ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని గ్రామస్తులు ఆరోపించారు. ప్రతిరోజు రాత్రి పగలు రాకపోకలతో బిజీగా ఉండే ఈ రోడ్డును వెంటనే మరమ్మతులు చేయాలి లేదా పునర్నిర్మించాలని అనేకసార్లు కోరిన పట్టించుకోవడంలేదని అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు నుండి బడాబాబులు వెళ్లే ఫామ్ హౌస్‌లకు మాత్రం మూడు కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించడం పట్ల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హిమాయత్ సాగర్ జలాశయం పక్కన కొందరు బడాబాబులు ఫామోజులు నిర్మించుకున్నారని వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం మూడు కోట్ల రూపాయలు వెచ్చించి రోడ్డు నిర్మించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అధికారులు వెంటనే స్పందించి గ్రామానికి వెళ్లే రోడ్డును పునర్నిర్మించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రస్తుతం నిర్మిస్తున్న రోడ్డును తాము అడ్డుకుంటామని హెచ్చరించారు. ప్రజలను గాలికి వదిలేసి బడాబాబుల సేవలో ప్రభుత్వం తరిస్తున్నదని ఆరోపించారు. అధికారులు వెంటనే జోక్యం చేసుకొని తమ గ్రామానికి వెళ్లే రోడ్డును పునర్నిర్మించాలని మరో సారి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు కొత్త కాపు రా జిరెడ్డి. వెంకటేష్ గౌడ్. రాజు యాదవ్. మహేష్ యాదవ్. కాంగ్రెస్ నాయకులు గుర్రంపల్లి ప్రవీణ్ యాదవ్. ఆర్. యాదగిరి. ఆర్ శివ.అల్వాల ఆంజనేయులు. ఆర్. నాగరాజు. గంధం రవి సిద్ధులు ముదిరాజ్. తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ఘాన్సీమియాగూడ,శంకరాపురం రోడ్డు

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయండి : పూసలపాటి యాదయ్య గౌడ్

శంషాబాద్, డిసెంబర్ 21, ప్రభాతవార్త హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి నుండి గాన్సీమియా గూడ గ్రామం మీదుగ శంకరాపురం పి వన్ రోడ్డుకు వెళ్లే రహదారిపై తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యుడు పూసలపాటి యాదయ్య గౌడ్ అన్నారు. ఈ రహదారిపై ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోవడంతో ప్రతిరోజు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు వెంటనే స్పందించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలో నుండి వెళ్లే రహదారిపై అనేక మలుపులు ఉండడంతో తరచుగా ప్రమాదాలు జరిగి అనేకమంది గాయాల పాలవుతున్నారని అన్నారు. ముఖ్యంగా గత వారం రోజులుగా జరుగుతున్న ప్రమాదాలతో స్థానికులు ఆందోళనకు గురవుతున్నారని యాదయ్య గౌడ్ తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడంతో పాటు మూల మలుపుల వద్ద ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని కోరారు.

సమగ్ర శిక్ష,కేజీబివి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

బొంరాస్‌పేట్,డిసెంబరు 21,ప్రభాతవార్త : మండల విద్యావనరుల కేంద్రం అవరణలో ఏర్పాటుచేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో సమగ్ర శిక్ష,కేజీబివి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని యూటీఎఫ్ మండల గౌరారం గోపాల్ అన్నారు. రాష్ట్రప్రభుత్వం సమశిక్ష,కేజీబివి ఉద్యోగులతో చర్చలు జరిపిపమ్మెను విరమింప చేయాలన్నారు. కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాలు, రెసిడెన్షియ ల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బేసిక్ పే అమలు, ఒకే రకమైన వేతనాలతో ఏళ్లతరబడి ప్రభుత్వం శ్రమ దోపిడి చేస్తుందన్నారు. పీఆర్సీ సిఫారసు ప్రకారం వార్షిక ఇంక్రిమె ట్లు,మెడికల్ రీయింబర్స్‌మెంట్,రిటైర్మెంట్ బినిఫిట్స్, మరణించిన వారికి ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయాలన్నారు. కార్యదర్శి అలీముద్దీన్,మల్లేష్, శివరాజ్, వెంకటయ్య ,రమేష్, నరేందర్‌గౌడ్, అన్వర్, మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రామానుజాన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థులకు క్విజ్‌పోటీలు

బొంరాస్‌పేట్,డిసెంబర్21,ప్రభాతవార్త : బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని రెయిన్‌బో పాఠశాలలో గణితశాస్త్ర పితమహుడు శ్రీనివాస రామానుజాన్ జయంతి సందర్భంగా శనివారం నాడు అయన చిత్రపటంకు పూలదండవేసి నివాళులర్పించి విద్యార్థులకు క్విజ్‌పోటీలను కరస్పాండెంట్ రాఘవేందర్ యాదవ్ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు గణితశాస్త్రంకు సంబంధించిన క్విజ్ పోటీలను నిర్వహించి అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమ తులను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పార్వతి, కవిత, స్వరూప, శ్రీవాణి, యాదమ్మ,సన సమ్రిన్, శ్రీలత, అపర్ణ, మంజుల, హైమద్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The General public is hereby informed that our client Shriram Finance Limited Pochampally Branch, Yadadri Bhuvanagiri Dist., is dealing with financing business in the course of business **Smt. Chilumula Sugunamma, W/o. Chilumula Jangaiah**, approached our client for finance and accepted to deposit her title deeds in respect of her property i.e.. All that the house bearing No.9-9-15 West Part, Assessment No.859, admeasuring 220 Sq.yards or 183.94 Sq.mtrs (Out of 420 Sq.yards), having its plinth area 156 Sq.feet, with R.C.C. roof & 156 Sft, with A.C.C. sheets, Situated at Irwin Village, Madgul Mandal, Ranga Reddy District, under Irwin Grampanchayath and Bounded as follows:- NORTH ' 10.-0' Wide Road, SOUTH: Land belongs to Koppula Bhimamma, EAST : Open Plot of H.No.9-9-15 East Part, WEST : House of Belongs to Chilumula Kushilaiah, towards security for the loan availed by her. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

S.SRINIVAS RAO, A.SUPRIYA, Advocates,
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad - 500 039
Cell : 9948104019

పూడూరు మండలం కడ్మూరు ప్రాథమిక పాఠశాలలో ర్యాలీ తీస్తున్న విద్యార్థులు

ఇళ్లలో పౌష్టికాహారాన్ని అందించే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి

పూడూరు, డిసెంబరు 21, ప్రభాతవార్త : పిల్లలకు తల్లిదండ్రులు తమ ఇండ్లలో పౌష్టికాహారాన్ని అందించే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయుడు మధు సూచించారు. శనివారం పూడూరు మండలం పరిధిలోని కడ్మూరు ప్రాథమిక పాఠశాలలో ఆహారోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు బయటి భోజనంతో పాటు చిరుదినుసులకు అలవాటు పడితే మానసికంగా,శారీరకంగా ఎదుగుదలకు ఆటంకం కలిగే అవకాశంఉందని వివరించారు. విద్యార్థులకు తమ పాఠశాలలో నాణ్యతగల మధ్యాహ్న భోజనాన్ని అందజేస్తున్నామని,ఎలాంటి రోగాల భారిన పడకుండా తమ ఇళ్లల్లోకూడా వేడి భోజనం అందించేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎపిసి చైర్మన్ మంచన్‌పల్లి లక్ష్మి,జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోసెస్,ఉపాధ్యాయులు ఖాజా మోయినోద్దీన్,అనూష,హరీష్‌బాబు, గ్రామస్తులు అనీల్ (బందయ్య), కుమారస్వామి,యాదయ్య,రవి,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రామానుజన్ జయంతి వేడుకలు

శంకర్‌పల్లి, డిసెంబరు 21, ప్రభాతవార్త: భారతీయ దిగ్గజ గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని శంకర్ పల్లి మండలంలోని భవానినగర్ కాలనీలోగల కృష్ణవేణి పాఠశాలలో వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మహమ్మద్ జాకీర్ అహ్మద్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. గణిత మేధావి శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 1887 తమిళనాడులోని తమిళ బ్రాహ్మణ అయ్యంగార్ కుటుంబంలో జన్మించారన్నారు. భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ గారి జన్మదిన పురస్కరించుకొని ప్రతి సంవత్సరం డిసెంబర్ 22న(1729) గణిత శాస్త్ర దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. శ్రీనివాస రామానుజన్ స్ఫూర్తితో విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని అగ్రభాగానికి చేరుకోవాలని ఆకాంక్షి ంచారు. డిసెంబర్ 22 ఆదివారం సెలవు దినం కావడంతో ముందస్తుగా డిసెంబర్ 21 శనివారం రోజున పాఠశాలలో 250 కి పైగా గణిత పరికరాలతో ప్రదర్శన అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పాండేశ్ కుమార్, ప్రముఖ వ్యాపారవేత బెజగం రాజు, చంద్రకుమార్, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పేదింటి పెళ్లికి ఆర్థిక సహాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

కేశంపేట డిసెంబరు 21 ప్రభాతవార్త కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సాంబ చంద్రయ్య రాములమ్మ కుమారుడు సాంబ రమేష్ వివాహం ఆదివారం జరిగేందుకు నిశ్చయమైనది. పెళ్లి కొడుకు రమేష్ ది నిరుపేద కుటుంబమని తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి పల్లె నర్సింగ్ రావు పెళ్లి ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయలను శనివారం తన అనుచరుల ద్వారా పెళ్ళికొడుకు తల్లి రాములమ్మకు అందజేశారు. తమ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించిన పల్లె నర్సింగ్ రావుకు రమేష్ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేష్,శ్రీశైలం, దయ రాఘవేందర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్చరిక ప్రకటన

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మా క్లెయింట్లు కొత్తపల్లి నర్సింహ్మ మరియు వీరి A.G.P. Holders మరియు 4 (నలుగురు) కలిసి సర్వే నెం: 438, విస్తీర్ణము: ఎ.4.00 గుంటలు, కవ్వగూడ (మర్లగూడ రోడ్), **హద్దు బందులు: ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** సర్వే నెం. 431లోని భూమి, **తూర్పు:** కృష్ణగౌడ్ గారి భూమి, **పడమర:** సర్వే నెం: 439, 1 అదనపు జూనియర్ సివిల్ జడ్జి కం మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్, రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ కోర్టు వారు Not to interfere peaceful possession of Petitioners మరియు క్రింద తెలిపిన వారు ప్రతివాదులు (Respondents) మనుష్యులు (1) మల్లేష్ గౌడ్ (2) సురేష్ ముదిరాజ్ మరియు కొంతమంది మా యొక్క భూమిపై దౌర్జన్యం చేసి మా భూమిలో కోర్టు ఆర్డరు వుండగా కాంపౌండ్ వాల్ చట్ట విరుద్ధంగా నిర్మించినారు. ఇట్టి భూమిపై ఐ.ఎ. నెం: 410/2022 ఇన్ ఓ.యస్. నెం:

సర్వేని పరిశీలిస్తున్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం

పేదల సొంతింటి కల సాకారం

ఆమనగల్లు, డిసెంబరు 21, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ పథకంతో పేదల సొంతింటి కల సాకారం అవుతుందని ఆమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వస్పుల శ్రీశైలం అన్నారు. దళారుల ప్రమేయం లేకుండా అర్హులైన ప్రతిఒక్కరికీ రేవంత్‌రెడ్డి సర్కారు ఇందిరమ్మ ఇళ్ళను అందిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో శనివారం జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ళ సర్వేను శ్రీశైలం పరిశీలించారు. సర్వే పారదర్శకంగా జరగాలని, ప్రజలలో ఏమైన అనుమానాలు, సందేహాలు ఉన్నా అధికారులు చొరవ చూపి వాటిని నివృత్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో వార్డు ఇంచార్జీ హేమలత, మల్లెపాకుల జగదీశ్, జంతుక గిరి, కర్నేరాజు, జనార్దన్, కాలనీవాసులు ఉన్నారు.

ఘనంగా ప్రపంచ ధ్యాన దినోత్సవం

ధ్యానం చేస్తున్న ఆమనగల్లు గ్రామర్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం

ఆమనగల్లు, డిసెంబరు 21, ప్రభాతవార్త: ఆమనగల్లు పట్టణంలోని ఆమనగల్ గ్రామర్ హైస్కూల్ లో శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు రోజు మాదిరిగానే విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ధ్యానముద్రలో ధ్యానం చేసి ఆకట్టుకున్నారు. ధ్యాన సాధనతో మానసిక ఉల్లాసం, మనస్సు కు ప్రశాంతత చేకూరుతుందని పాఠశాల నిర్వాహకులు ప్రదీప్ కుమార్ , శివలింగం, సంజీవ్ కుమార్, కోట్ల వెంకటేష్ తెలిపారు. చిన్నప్పటినుండే ధ్యాన సాధన అలవాటు చేసుకోవాలన్నారు. పాఠశాలలో ప్రతిరోజు విద్యార్థులకు ధ్యానం గురించి వివరించడమే కాకుండా సాధన కూడా చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. అలాగే గణిత మధ్యాహ్నం పాఠశాలలో గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. గణితకార్యక్రమంలో సుమతి, సమ్రిన్, ఆసియా, జయలక్ష్మి, బాలీశ్వర్, నికిత, మోనిక ,జ్యోతి, అనూష, సునీత, సరస్వతి తదితరులు ఉన్నారు

ఘనంగా ఫుడ్ ఫెస్టీవల్

ఫుడ్ ఫెస్టీవల్‌లో తిను బండారాలను పర్యవేక్షిస్తున్న హెచ్ఎం. రవికుమార్ తదితరులు

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 21, ప్రభాత వార్త: వంటల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ఫుడ్ ఫెస్టీవల్ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని ప్రతాప సింగారం ప్రభుత్వ జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. రవికుమార్ అన్నారు. పోచారం మున్సిపల్ ప్రతాప సింగారం జడ్పీ పాఠశాలలో శనివారం ఫుడ్ ఫెస్టీవల్ కార్యక్రమం జరిగింది. ఫుడ్ ఫెస్టీవల్ కార్యక్రమంలో విద్యార్థులు స్వయంగా వంటలు ఎలా చేయాలో తెలుసుకున్నారు. వంటల చేయడం ద్వారా తినే ఆహారం పట్ల విద్యార్థులకు అవగాహన కలుగుతుందని అన్నారు. ఒక్కో తరగతి విద్యార్థులు రెండు రకాల వంటలు తయారు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని ప్రధానోపాధ్యాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

గుండ్లపోచంపల్లి మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశం

మేడ్చల్, డిసెంబరు 21. ప్రభాతవార్త ః గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు అంశాలపై చర్చించి పలు అభివృద్ధి పనులు చేయడానికి గాను రూ. 1.30 కోట్ల నిధులను ఆమోదించారు. మున్సిపల్ పరిధిలోని 15 వ వార్డులో రూ 18 లక్షల అంచనాతో మంచినీటి బోర్‌వెల్స్ మరమ్మత్తులు, అదే వార్డులో రూ. 18 లక్షల అంచనాతో డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ రిపేరు, రూ 18 లక్షల అంచనాతో మున్సిపల్ వాహనాల రిపేరు చేయడానికి ఆమోదించారు. అదే విదంగా రూ 60 లక్షల నిధులతో మున్సిపల్ పరిధి కండ్లకోయలోని గుబ్బకోల్డ్ స్టోరేజ్ నుండి గౌడవెల్లి గ్రామం వరకు, గుండ్లపోచంపల్లి మునీరాబాద్ రోడ్డులో సింగల్ హర్మ్ లైట్ల ఏర్పాటుకు, 10 లక్షల అంచనాతో నీటి సరఫరా పైప్‌లైన్ రిపేర్లు, మెటీరియల్ కొనుగోలుకు ఆమోదించి తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రభాకర్, కమిషనర్ స్వామి పాల్గొన్నారు.

సీఎం కప్ క్రికెట్ విజేతలకు బహుమతు ప్రదానం

మేడ్చల్, డిసెంబరు 21. ప్రభాతవార్త ః గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో సీఎం కప్ క్రికెట్ పోటీల ముగింపు వేడుకలు శనివారం జరిగాయి. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి బహుమతిని అందజేశారు. ఈ పోటీల్లో ఫైనల్ మ్యాజ్‌లో మున్సిపల్ 1 వ వార్డు కౌన్సిలర్ రజితా వెంకటేష్ టీంపై 13వ వార్డు కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్ టీం గెలుపొందింది. సాయంత్రం విజేత టీంకు బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ స్వామి, వైస్ చైర్మన్ ప్రభాకర్, వార్డు కౌన్సిలర్లు సరస్వతి మోహన్‌రెడ్డి, హంస రాణి కృష్ణగౌడ్, మున్సిపల్ సిబ్బందిపాల్గొన్నారు.

స్వాములకు బిక్ష ఏర్పాటు

షాద్‌నగర్, డిసెంబరు 21 (ప్రభాతవార్త) : బీజేపీ సీనియర్ నాయకుడు మల్చలం మురళీ తన కూతురు లక్ష్మీప్రియ జన్మదినం సందర్భంగా పట్టణంలోని శివమారుతీ గీతా అయ్యప్ప మందిరంలో అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య, నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, శేరి విష్ణువర్ధన్ రెడ్డి, చెట్ల వెంకటేష్, ప్యాట అశోక్, వంశీకృష్ణ, హరిభూషణ్, ఎంకనోళ్ల వెంకటేష్, మల్చలం రాము తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు నైపుణ్యం అవసరం : మాజీ ఎమ్మెల్యే

షాద్‌నగర్, డిసెంబరు 21 (ప్రభాతవార్త) : ప్రతి విద్యార్థికి చదువుతో పాటు నైపుణ్యం కూడా ఉండాలని అప్పుడే ఏ రంగంలో అయినా రాణించగలమని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. షాద్‌నగర్ పట్టణంలోని గ్రీన్ పార్క్ ఫంక్షన్ హాల్‌లో కాకతీయ హై స్కూల్ 14వ వార్షికోత్సవానికి షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యులు టీవీ రంగయ్య, కౌన్సిలర్ ప్రేమలత యుగంధర్, తదితరులు విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డికి ఘనస్వాగతం పలికారు.

అంబేద్కర్‌పై అమిత్‌షా అనుచిత వ్యాఖ్యలు సరికాదు

అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న ప్రజాసంఘాల నేతలు

ఆమనగల్లు, డిసెంబరు 21, ప్రభాతవార్త: భారత రాజ్యాంగ నిర్మాత, బాబా సాహేబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పట్ల కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా అవహేళనగా మాట్లాడడం ఆయన బాధ్యతరహితానికి నిదర్శనమని ఆమనగల్లు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఒగ్గు మహేశ్ అన్నారు. భారతరాజ్యాంగాన్ని ప్రపంచ దేశాలకు ఆదర్శంగా రూపొందించిన అంబేద్కర్‌తోపాటు భారత రాజ్యాంగంపట్ల బీజేపీ పార్టీకి ఉన్న లోకువ, చిత్తశుద్ధికి అమిత్‌షా వ్యాఖ్యలు అందుకు నిదర్శనమని ఆయన ఆరోపించారు. మండల సభలో కేంద్ర మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పేర్కొంటూ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు ఒగ్గు మహేశ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలు ప్రజాసంఘాల ప్రతినిధులు, దళితసంఘాల నేతలు హాజరైనారు. అంబేద్కర్ కృషి వల్లనే దేశంలో నేడు అన్ని వర్గాల

తలకొండపల్లిలో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న నాయకులు

ప్రజలు రిజర్వేషన్ల ఫలాలను పొందుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈమేరకు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి ఉద్దేశపూర్వకంగా భారతరాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానించేలా వ్యవహరిస్తే కఠిన చట్టాలు తీసుకురావాలని మహేశ్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జంతుక శంకర్, వంకేశ్వర్ భీమయ్య, జంతుక యాదయ్య, పులికంటి మైసయ్య, వస్పుల సాయిలు, అబ్దుల్ హఫీజ్, రమేశ్, సుందర్, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లిలో..

తలకొండపల్లి,డిసెంబరు 21 ప్రభాతవార్త ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని అమిత్‌షా దిష్టిబొమ్మను తలకొండపల్లి మండల కేంద్రములో శనివారం దగ్ధం చేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ..నవ భారత నిర్మాత అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం గురించి ప్రస్తావించిన అమిత్ షా తీరు తన మనువాద దృక్పథాన్ని బయట పెట్టారని పేర్కొన్నారు. భారత రాజ్యాంగానికి మొదటి విలన్‌గా బీజేపీ ఐతే,రెండవ విలన్ అగ్ర వర్ణ, ఆధిపత్యం లో అనేక పర్యాల మద్య అంబేద్కర్ కు, భారత రాజ్యాంగానికి బద్ద శత్రువులని పేర్కొన్నారు.కేంద్ర హోం మంత్రి అమిత్ షా అంబేద్కర్ పేరును అవమానిస్తూ పార్లమెంట్ లో మాట్లాడడం భారత జాతి మొత్తాన్ని అవమానించ డమేనీ.. కేంద్ర హోం మంత్రి మాటల్లో అహంకార పూరిత నిచ్చెన మెట్ల వర్ణ వ్యవస్థ వ్యంగం ధ్వనిస్తుందన్నారు.అమిత్‌షా యావత్ భారత వానికి క్షమాపణలు చెప్పాలన్నారు.

వెలిజర్లలో అమిత్‌షా దిష్టిబొమ్మ దగ్ధం

షాద్‌నగర్, డిసెంబరు 21 ప్రభాతవార్త : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ వెలిజర్ల గ్రామంలో అంబేద్కర్ యూత్ సభ్యులు అమిత్‌షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు తుప్పరి జంగయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం గుర్తించి ప్రస్తావించిన అమిత్ షా తీరు మనువాద దృక్పథాన్ని బయట పట్టిందని, భారత రాజ్యాంగానికి మొదటి విలన్ బీజేపీ అయితే, రెండవ విలన్ అగ్రవర్ణ, ఆధిపత్యంలో ఉన్న ప్రతి పార్టీ, ప్రతి సంస్థ అంబేద్కర్‌కు, భారత రాజ్యాంగానికి బద్ద శత్రువులని పేర్కొన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా అంబేద్కర్ పేరును

అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న దృశ్యం

అవమానిస్తూ పార్లమెంటులో మాట్లాడడం భారత జాతి మొత్తాన్ని అవమానించడమే అని అన్నారు. అమిత్ షా మాటల్లో అహంకార పూరిత నిచ్చెనమెట్ల వర్ణ వ్యవస్థ వ్యంగ్యం ధ్వనిస్తుందని, యావత్ భారతావనికి క్షమాపణలు చెప్పాలన్నారు. ఆ పదవిలో ఉన్నావంటే దానికి కారణం అంబేద్కర్ అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. మనువాద హంతకుల నుండి భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని అన్నారు. అమిత్ షా మాటలను చూస్తుంటే ఆయనకు దళిత కులాల మీద వివక్ష కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని, వివక్ష పోవాలనే అంబేద్కర్ పోరాటం చేసి ఆత్మగౌరవం కల్పించారని, అలాంటి అంబేద్కర్‌పై అమిత్ షా ఇష్టానుసారం మాట్లాడడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రధానమంత్రి మేల్కొని తక్షణమే అమిత్ షాపు మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డి శ్రీనివాస్, తుప్పరి శ్రీశైలం, మర్రి రాజు, తుప్పరి శంకర్, మర్రి శివకుమార్, తుప్పరి యాదగిరి, తుప్పరి రమేష్, చిల్కమర్రి యాదయ్య, కావలి ప్రభు మహారాజ్, యూత్ సీనియర్ నాయకులు బైండ్ల మల్లేష్, తుప్పరి జంగయ్య, బైండ్ల వెంకటేష్, మంద రాజు, తుప్పరి కుమార్, మర్రి జైపాల్, మర్రి రమేష్, జాంగారి శ్రీకాంత్, దొడ్డి చందు, దొడ్డి రామకృష్ణ, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఆహారదినోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

ఘనంగా తెలంగాణ ఆహార దినోత్సవ కార్యక్రమం

దౌల్తాబాద్,డిసెంబరు 21 ప్రభాతవార్త; దౌల్తాబాద్ మండల కేంద్రంలోని మండల పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాలలో శనివారంరోజు విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు సమా వేశమై తెలంగాణ ఆహార దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నపిర్వహిం చారు. ఈ సంధర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ...తినే ఆహారంలో పిండి పదార్థాలు,మాంసపుకృత్తులు,క్రొవ్వు పదార్థాలు ఉండేటట్లు చూడాలని, పండ్లు,ఆకుకూరలు, కూరగాయలు,చిరుధాన్యాలు తినేలా చూడాలని అన్నారు. విద్యార్థులు కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని సూచించారు.అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు వారి ఇళ్లల్లో చేసే వంటకాలు చూయిస్తూ విద్యార్థులు గ్రామస్థు లకు వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాయమ్మ, ఉపాధ్యాయులు సాయిలు గౌడ్,శదనమ్మ,రేణుక,మొయినుద్దీన్, రమేష్, వెంకటేషం,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడానైపుణ్యతతో స్ఫూర్తిని చాటాలి

విద్యార్థులను అభినందిస్తున్న డైరక్టర్ సుధీర్‌ప్రేమ్‌కుమార్

ఘట్‌కేసర్, డిసెంబరు 21, ప్రభాతవార్త: విద్యార్థులు కష్టపడి పట్టుదలతో తాను నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించుకోవచ్చని కేపీఆర్ఐటీ డైరక్టర్ బి.సుధీర్‌ప్రేమ్‌కుమార్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఘణాపూర్‌లోని కొమ్మూరి ప్రతాపరెడ్డి కళాశాలలో శనివారం వాలీబాల్ విజేతలను అభినందించారు. ఇటీల రంగారెడ్డిజిల్లా నెహ్రూ యువజకేంద్రం నిర్వహించిన బ్లాక్‌స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌లో కేపీఆర్ఐటీ విద్యార్థులు గెలుపొందారు. ప్రశంసాపత్రాలు, మెడల్స్ పొందిన విద్యార్థులకు వాటిని అందజేశారు. ఈసందర్భంగా చైర్మన్ కొమ్మూరి ప్రతాపరెడ్డి, వైఎస్‌చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డిల సూచనలతో కళాశాల డైరక్టర్ బి.సుధీర్‌ప్రేమ్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ రవీంద్ర ఎక్లార్కర్, క్రీడల సమన్వయకర్త కె.మదన్, పిజికల్ డైరక్టర్లు ఎ.రంజిత్, టి.లివిజాలు వాలీబాల్ జట్టు క్రీడాకారులను అభినందించారు.

స్వచ్ఛతపై ఘట్‌కేసర్ మున్సిపల్‌కు చేంజ్‌మేకర్స్ అవార్డ్

ఘట్‌కేసర్, డిసెంబరు 21, ప్రభాతవార్త: చెత్త నిర్వహణ, పరిశుభ్రతపై మెరుగైన సేవలు అందించిన ఘట్‌కేసర్ మున్సిపాలిటీకి కేంద్ర ప్రభుత్వం నుంచి చేంజ్‌మేకర్స్ అవార్డు లభించింది. న్యూదిల్లీలో సీఎస్ఈ- ఎంఒహెచ్ యుఏ ఆధ్వర్యంలో జరిగిన చేంజ్‌మేకర్స్ కన్క్లేవ్ కార్యక్రమంలో ఘట్‌కేసర్ మున్సిపల్ స్వచ్ఛసర్వేక్షన్ ఇంచార్జ్ పి.యోగేశ్వర్ సీఎస్ఈ డైరక్టర్ డాక్టర్ సునీత నరైన్ చేతుల మీదుగా చేంజ్‌మేకర్ అవార్డును అందుకున్నారు. 2021 నుంచి 2024 వరకు స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా స్వచ్ఛత కార్యక్రమాలు, స్వచ్ఛసర్వేక్షన్‌లో మెరుగైన ప్రదర్శన, చెత్తతో నూతన వస్తువులు తయారు చేయడం, కేంద్రప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా స్వచ్ఛ కార్యక్రమాలు, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మున్సిపాలిటీలకు ఈ అవార్డులను కేంద్రం ప్రదానం చేసింది. ఈసందర్భంగా మరోసారి కేంద్ర ప్రభుత్వం నుంచి చేంజ్‌మేకర్స్ అవార్డు రావడం పట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్ హర్షం వ్యక్తం చేశారు. గతంలో మూడు సార్లు స్వచ్ఛసర్వేక్షన్ అవార్డు మున్సిపాలిటీకి వచ్చిందని ఈసారి చేంజ్‌మేకర్ అవార్డుకు సహకరించిన పట్టణ ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి, పారిశుద్య కార్మికులకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

ఘట్‌కేసర్, డిసెంబరు 21, ప్రభాతవార్త: ప్రజలకు విద్యుత్ సమస్యలు లేకుండా తగిన చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ పడమటిసాయిగూడెంలో ఆమె పర్యటించి ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ ప్రజల సమస్యలపై స్పందించి తన సొంత నిధులతో 15 విద్యుత్‌దీపాలు వేయించి 700 మీటర్ల సర్వీస్ వైర్ ఏర్పాటు చేయించారు. నీటి సమస్యను తీర్చేందుకు త్వరలో బోర్ వేయించనున్నట్లు ఆమె తెలిపారు. మాజీ ఎంపిటిసి చిల్కూరి గోపాల్‌రెడ్డి, మున్సిపల్ కార్మికులు ఉన్నారు.

క్రిస్‌మస్ వేడుకల్లో చైర్‌పర్సన్...

ఘట్‌కేసర్ మున్సిపల్ గూంటిగూడెంలో జరిగిన క్రిస్‌మస్ వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ పాల్గొన్నారు. ఫాస్టర్ ఏసుప్రభువు జీవనం, మరణంకు సంబంధించిన విషయాలను తెలియజేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ కేక్‌కట్ చేసి తినిపించగా నిర్వహకులు ఆమెను శాలువాతో సన్మానించారు. యూత్ సభ్యులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో మాజీ వార్డుసభ్యులు సల్లూరి నర్సింగ్‌రావు, మీసాల సుధాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలి సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎన్.రాజు

షాద్‌నగర్, డిసెంబరు 21 (ప్రభాతవార్త) : తెలంగాణ రాష్ట్రంలో సుమారు 25 లక్షల మంది కార్మికులు రవాణా రంగం మీద ఆధారపడి స్వయం ఉపాధి పొందుతున్నారు. వీరిలో ఎక్కువ శాతం మంది చదువుకున్న యువకులు ఉద్యోగ అవకాశాలు లేకపోవడం వలన ప్రైవేటు ఫైనాన్స్, లోన్స్ తీసుకొని ఈ రంగంలోకి వస్తున్నారు. ప్రభుత్వం నుండి వీరికి ఎలాంటి సంక్షేమ పథకాలు లేవని, పైగా వీరికి ట్రాఫిక్ పోలీస్, రవాణా శాఖ అధికారులు విపరీతమైన పెనాల్టీలు వేస్తున్నారని, దీనివల్ల కార్మికులపై భారం పడుతుందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎన్.రాజు అన్నారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవలందించడంలో ఈ రంగం కార్మికులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని, మహిళలకు బస్సులో ఉచిత బస్సు సౌకర్యం కల్పించడాన్ని తాము ఆహ్వానిస్తున్నామని, కానీ ఈ పథకం వలన ఆటోలకు ఆదాయం తగ్గిందని, ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వం త్రీ వీలర్ ఆటోలకు స్థానికంగా రిజిస్ట్రేషన్ చేసేవిధంగా చొరవ తీసుకోవాలని, గీత, నేత, బీడీ కార్మికులకు ఇస్తున్నట్లుగా ఆటో డ్రైవర్లకు జీవన భృతిగా రూ.4,500 చెల్లించాలని, రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్, ఫిటినెస్ ప్రభుత్వమే భరించాలని, ప్రమాద బీమా రూ.5లక్షలు, ఆరోగ్య శ్రీ ద్వారా రూ.10 లక్షల ఉచిత వైద్యం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కావలి రాజు, అయూబ్, సికిందర్, శ్రీశైలం, మన్నె చిన్నయ్య, భాస్కర్, మహేష్, సాయి, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్ ఆర్టీసీ డిపో ఆదాయం పై దిశా కమిటీ మెంబర్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ఆరా..

వికారాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్తః వికారాబాద్ ఆర్టీసీ డిపో లాభాల బాట నడిచేందుకు తమ వంతు కృషి చేస్తామని, ఇందుకు సరైన సమాచారం ఇవ్వాలని డిపో మేనేజర్ అరుణ ను శనివారం దిశ కమిటీ మెంబర్ డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వికారాబాద్ డిపో పరిధిలో సమయానికి బస్సులు నడుపడం లేదని, విద్యార్థులు సైతం సమయానుకూలంగా బస్సులు నడుపకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ విషయమై బస్సుల సంఖ్యను తెలియజేయాలని డీఎం ను కోరినట్లు ఆయన తెలిపారు. ప్రజల రావాణా సౌకర్యార్థం బస్సుల సంఖ్యను ఎందుకు పెంచలేదని ఆయన డీఎం ను ప్రశ్నించారు. డిపో పరిధిలో ఒక్కో బస్సు రూట్‌లో ఎన్ని బస్సులు నడుపుతున్నారని, ప్రతి రోజు ఆ బస్సుల్లో ఎంతమంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారని, వారిలో మహిళలు ఎంత మంది ప్రయాణిస్తున్నారని ఆరా తీసినట్లు పేర్కొన్నారు. మహిళా ప్రయాణికుల కోసం ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తుందని, సీట్ల కంటే ఎక్కువగా ఎంత మంది ప్రయాణికులు ప్రయాణం చేస్తున్నారని డిపో మేనేజర్‌ను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ విషయమై పలు సమస్యలను అదిగమించేందుకు ఆర్టీసీ అభివృద్ధికి తోడ్పాటునందించేందుకు సరైన సమాచారాన్ని త్వరగా ఇవ్వాలని కోరుతూ డీఎం కు వినతిపత్రం సమర్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మోహన్‌రెడ్డి, రాఘవేందర్, శివరాజ్, యాదగిరి తదితరులు ఉన్నారు.

రోడ్డు వెడల్పుకు దుకాణాల కూల్చివేతలు

-బాధితులకు పరిహారం, ఇందిరమ్మ ఇండ్లు

జేసీబీతో దుకాణాలను కూల్చివేస్తున్న దృశ్యం

ఘట్‌కేసర్, డిసెంబరు 21, ప్రభాతవార్త: ఘట్‌కేసర్‌లో శనివారం రైల్వేవంతెన నిర్మాణంలో భాగంగా రోడ్డు వెడల్పు పనులు చేపట్టారు. రహదారికి ఇరువైపులా ఉన్న దుకాణాలు, ఇండ్లను అధికారులు జేసీబీతో కూల్చివేయించారు. ఉదయం పోలీస్ బందోబస్తు మధ్య రెవెనూ ్య, మున్సిపల్ అధికారులు, సిబ్బంది చేరుకొని కట్టడాల కూల్చివేతలు చేపట్టారు. రెండు వైపులా నిర్మాణాలు తొలగించడం ద్వారా ఆర్టీసీ బస్సుల రాకపోకలకు అవకాశం ఉంటుందని అంటున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు బందబస్తు మధ్య కూల్చివేతలు కొనసాగించగా కొందరు నష్ట పరిహారం తీసుకోకుండా హైకోర్టులో స్టేఆర్డర్ తీసుకురాగా ఏలా కూల్చివేస్తారని ప్రశ్నించారు. ఘట్‌కేసర్‌లో గత 20 రోజులుగా వంతెన పూర్తి చేయాలని జేఏసీ ఆధ్వర్యంలో రిలేనిరాహరదీక్షలు కొనసాగగా కాంగ్రెస్ నేతలు బాధితులు, జేఏసీ సభ్యులతో చర్చించి దీక్షలను విరమింపజేశారు. జేఏసీ నేతల విజ్ఞప్తి మేరకు మేడ్చల్ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్‌లు వచ్చి జేఏసీ సభ్యులు, రైల్వేబాధితులతో చర్చించారు. దుకాణాలు, ఇండ్లు కోల్పోయిన బాధితులలో అర్హులైన ఇళ్లు లేని నిరుపేదలు ఉంటే వారికి ఐదు లక్షల రుపాయలతో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తామని వారు హామీ ఇచ్చారు. 102 మంది బాధితులకు అవార్డు ఉందని 25 మంది నష్ట పరిహారం పొందారని, ఏడుగురు హైకోర్టు ఆశ్రయించారని వజ్రేశ్‌యాదవ్ తెలిపారు. 53 మంది బాధితులతో మున్సిపల్ చైర్‌పర్సన్, ప్రజాప్రతినిధులు చర్చించారని పరిహారం తీసుకునే